కాఫీలో అత్యంతరుచికరమైనది
పి.సి.పి. కాఫీ
కాంటమ్స్ కాఫీ ప్రాసెసింగ్ వర్క్స్ గుంటూరు-2.

Regd No. M. 1118

సంపుటం 48 సంచిక 268

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

THE ANDHRA PARTIKA - MADRAS

సోమవారం 1-1-1962 ★★ 6 పుటలు 7 నయాపైసలు

FOR ALL KINDS OF LETTERS
LIFCO'S
LITTLE BOOK OF LETTERS
7th Edn 679 Topics in 212 pp.
Re. 1/87 By Post Rs. 2/70
LIFCO, Madras-17: M. Damodaram & Co. Appah Street, Madras-1: P. Venkat Ram & Co. Vijayawada & 9 anchal and Nagarbhoomi Mg. South.

62-1

3168958

యుద్ధవిరమణకు ఒప్పుకోకపోతే తాత్కాలికంగా అల్జీరియా విభజన

డిగాల్ ప్రకటనలో గూఢార్థం: ఫ్రెంచి రాజకీయవర్గాల భాష్యం

ఓరాన్‌లో తెల్లవాళ్ల దౌర్జన్యాలు: ఉద్రిక్తస్థితి

పారిస్, డిసెంబర్ 31:

అల్జీరియాలో విప్లవనాయకులు యుద్ధవిరమణకు అంగీకరించక పోయేపక్షంలోను, స్వయంనిర్ణయాధికారసూత్రం అమలుకు కలిసిరాకపోయేపక్షంలోను అల్జీరియా విభజనను తాత్కాలిక పరిష్కారమార్గంగా ఫ్రెంచిప్రభుత్వం అనుసరించగలదని అధ్యక్షుడు డిగాల్‌కు సన్నిహితులైనవారు నిన్న వెల్లడించారు. డిగాల్ సైనికోపసంహరణ ప్రతిపాదనను అల్జీరియా జాతీయవాదులప్రభుత్వం హర్షించినట్లు ట్యూనిస్‌నుంచి వార్త అందింది.

1962 లో అల్జీరియాలోని ఫ్రెంచి సైన్యంలో అత్యధికభాగం ఉపసంహరించబడుతుందని మొన్న అధ్యక్షుడు డిగాల్ టెలివిజన్‌లో చేసిన గోష్టి గూఢార్థం ఇదేనని ఈ వర్గాలు పేర్కొంటున్నవిధంగా.

దేశవిభజనకు ఫ్రెంచి ప్రభుత్వం ఉద్యమించే పక్షంలో యూరోపియనులకు, ఫ్రెంచి అభిమానులైన ముస్లిములకు అల్జీర్స్ చుట్టుపట్టలను, ఓరాన్‌లోను, కొన్నిప్రాంతాలను కేటాయించి అల్జీరియాలోని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. జాతీయవాదుల రహస్య సైనిక సంస్థ ఎటి ఆక్షేపణీయాన్నికి ఇప్పటికే పూనుకొనవలె దూరంగుంటున్నారు.

అల్జీరియా అంతటా రక్షణ చర్యలు మామూలుగానే వున్నప్పటికీ, అల్జీర్స్‌లో మటుకు వీధులలోనికి కాలు పెట్టకుండా పోయేటట్లు ఆంక్షలు హెచ్చు తున్నవని అల్జీరియా ముఖ్యనగరం నుంచి రాయిటర్ విలేకరి వ్రాశారు.

గత ఐదురోజులలోను అల్జీరియాలో 58 మంది వధించబడినారు. వీరిలో అధికులు ముస్లిములు. పటపటలు, ఫ్రమటుల గంటలకు ఒకటి చొప్పున చిత్రహింసకు గురి అయినారు.

జాతీయవాదుల హర్షం

మొన్న డిగాల్ టెలివిజన్‌లో చేసిన ప్రకటనపట్ల అల్జీరియా విప్లవకారులు సుముఖత వ్యక్తపరచినట్లు తాత్కాలిక ప్రభుత్వ కేంద్రస్థానమైన ట్యూనిస్ నుంచి వార్త చేరింది. జాతీయ వైఖరి ఆధారంగా అల్జీరియాలో పెక్కుతోట్ల నిరసన ప్రదర్శనలు, ప్లాస్టిక్ బాంబు పేలుడుదుర్ఘటనలు జరిగినట్లు సమాచారం చేరింది.

పశ్చిమ అల్జీరియాలోని ఓరన్‌లో దాదాపు 500 మంది యూరోపియన్ యువకులు నగరమధ్యంలో నిరసన ప్రదర్శనలు జరిపారు. ఎదురుతోట్ల సంఘర్షణలు జరిగినవి. దౌర్జన్యాలకు ఇద్దరు బలి అయినారు. [illegible]

మొన్న రాత్రి ఫ్రెంచి సైనికులు గుండెసలపై కాల్పులు జరపగా ఒక ఫ్రెంచి జాతీయుడు, ఇద్దరు యూదులు మరణించారు అందుకు విచారమూనవలసి యూరోపియన్ కర్తలు హర్తాళ్ జరిపారు.

ఓరాన్‌లో పరిస్థితి మరీ ఉద్రిక్తంగా వుంటేసరికి కర్ఫ్యూ కాలాన్ని మరి మూడుగంటలకు పెంచారు.

నిన్న అల్జీర్స్‌లోను, ఓరాన్‌లోను ఘోర దౌర్జన్యాలు హెచ్చువని విదుకరు యూరోపియన్‌లతో పాటు కనీసం 15 మంది మరణించివుంటారని, అంచనా వేశారు.

ఓరన్‌లో యూరోపియనుల గుంపు ఒకటి బస్సులో పోతున్న ముస్లింయువకులందరు దించి, రోడ్డుమీద యూదుల్ని, కత్తితో పొడిచి, రివాల్వర్ ప్రేల్చి చంపారు. ఇంకొకచోట యూరోపియనుల గుంపుమధ్య ఇద్దరు ముస్లిము అట్టి ఘోర మరణానికి గురి అయినారు.

అల్జీర్స్‌లో హోటల్‌లో పెరుగుతున్న యూరోపియన్ ముస్లింయువకుల గుంపు ఒకటి కిందకు ఈడ్చి ఇనుపకడ్డీతో తలపై మోదారు. నిమ్మట పలువురు యూరోపియనులు ఒక ముస్లిం యువకుని పై ప్రతీకారం జరిపారు.

అల్జీరియా ముఖ్యనగరం నుంచి రాయిటర్ విలేకరి వ్రాశారు.

గత ఐదురోజులలోను అల్జీరియాలో 58 మంది వధించబడినారు. వీరిలో అధికులు ముస్లిములు. పటపటలు, ఫ్రమటుల గంటకు ఒకటి చొప్పున చిత్రహింసకు గురి అయినారు.

ఇటీవల 22 వ ఢిల్లీ ఫుట్‌బాల్ స్టేడియంలో భారత స్కౌట్లు, గైడ్లు రెండవ జాతీయ కోర్టువానికి ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేసి, గైడ్లు సైనికాభివందనలు స్వీకరిస్తున్నప్పటి చిత్రం

నేటినుండి రాష్ట్రమంతటా గ్రామోద్యోగుల సత్యాగ్రహం

మంచిచెడ్డల బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదే అని రాష్ట్ర సంఘ అధ్యక్షుని హెచ్చరిక

విజయవాడ, డిసెంబరు 31:

రాష్ట్రమందలి గ్రామోద్యోగులెల్లరు ఎటువంటి భయ సందేహములకు లోనుగాక తాము ఇదివరలో తీర్మానించుకున్న రీతిగా జనవరి 1 వ తేదీనుండి సహాయనిరాకరణోద్యమము జయప్రదముచేయుటకు సంసిద్ధులుగా ఉండవలెనని గ్రామోద్యోగులెల్లరకు ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగసంఘం హెచ్చరిస్తూ ప్రకటించింది.

ఇందలి మంచి చెడ్డలకు బాధ్యత వహించవలసినవి ప్రభుత్వమే కాని, గ్రామోద్యోగులు కారని ప్రజాధికారి వేంకటరామయ్య గ్రామోద్యోగ సంఘం విజ్ఞప్తిచేసింది.

రాష్ట్ర గ్రామోద్యోగ సంఘాధ్యక్షులు ప్రకటనలో యింకా యిలా పేర్కొనబడినది:

"గ్రామోద్యోగుల కోర్కెలు న్యాయమైనవి, చట్టబద్ధమైనవి, నిజమైనవి అని ప్రజలు గ్రహించినటకు నిదర్శనముగా అన్ని జిల్లాల మహాధర్నాలలోను గ్రామోద్యోగులే కాకుండా ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధ్యక్షులు, ఇతర గ్రామ పెద్దలు పాలుగొనడమే కాకుండా, మా ఉద్యమ నిధికి విరివిగా విరాళాలివ్వడము పల్లవ గేటెల్లు మారుతున్నది. ఒక్క పారత్వ పరిరక్షణ, జీతము పెంపుదలలే మా సమస్యలు కాదు. కొన్ని చోటలందు గ్రామోద్యోగులను నిరుద్యోగులుగా చేసి కొన్ని చోట్ల పుటుంబాలను నిరాశ్రయులుగా చేయ సంకల్పించిన ప్రభుత్వ "గ్రామాల రీ గ్రూపింగ్" విధానాన్ని ప్రతి ఘటించడమే మా సంఘ ఆశయము. తిన తిప్పలేనిదే యే గ్రామోద్యోగివాని, గ్రామ నౌకరు గాని నిరుద్యోగి కావాలన్నదే మా నినాదము.

అధికార వికేంద్రీకరణ మను పౌర గ్రామస్థాయిలో పటిష్టమైన గ్రామపరిపాలనమే మా లక్ష్యమని చెప్పుచూ, అందుకు విరుద్ధమైన పంచాయితీగా కొన్ని గ్రామాలను కలిపే ప్రభుత్వ 'రీ గ్రూపింగ్ నిర్ణయం' లోని అంతర్యాన్ని గ్రామోద్యోగులే కాకుండా, ప్రజలు కూడా అర్థం చేసుకోలేని స్థితిలో మన్నారనుట నిర్వివాదాంశము.

ప్రభుత్వము పామరస్య పూర్వకముగా మా కోర్కెలు పరిశీలించి న్యాయం కలుగ చేస్తుందన్న ఆశ గ్రామోద్యోగులలో పూర్తిగా నశించింది. ఇందుకు ప్రభుత్వ ప్రకటనలే నిదర్శనము. ఒక వంక ప్రభుత్వము గ్రామోద్యోగుల సమస్యలపై తుది నిర్ణయము 31-12-61 కి చేస్తామని ప్రకటించుచూ, నిన్న మొన్నటి వార్తాపత్రికలలో ప్రతి జిల్లాకు గ్రామోద్యోగులుగా నియమింప బడే కొత్త తివారీ ట్రయినింగ్ కేంద్రాలు స్థాపిస్తామని ప్రకటించెడము, గౌరవ నీయ అర్థికశాఖా మాత్యులు ఎన్. జి. ఓ ల జీతములు పెంపుదలగురించి ప్రస్తావిస్తూ గ్రామోద్యోగులకు కూడా త్రి ఉన్నతిన్ సంఘం నిధాన్యుల దృష్ట్యా జీతములు పెంచవలసి వుంటుందని సూచించడములో మిళితమైన భావాన్ని గ్రహించి గ్రామోద్యోగుల పట్ల స్వయం పూర్తిగా పరిష్కరింపబడవన్న భావము ప్రస్ఫుట మవుచున్నది."

బెదిరింపులకు గ్రామోద్యోగులనిర్ణయం మారదు

ఎల్లమంచిలి, డిసెం 30: గ్రామోద్యోగుల పని పంచాయతీ సమితుల ద్వారా నిర్వహించ బడుతుందని గౌరవ నీయులైన ప్రధాన ముఖ్యమంత్రి గారు ఇటీవల రాజమండ్రిలో మాటాడుతూ భయపెట్టబూనారు అంతమాత్రంచేత జనవరి 1 నుండి సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించ గ్రామోద్యోగులు చేసుకున్న నిర్ణయం మారదు. అని రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ కె వీరభద్రరావు తెలియజేశారు.

ఇంక రాయబారాల ప్రసక్తి వుండదని, గత 2, 3 ఏండ్లుగా రాయబారాలు జరుగుతుండేవి. ఫలితమేమీ కలుగలేదని, రాయబారాలవల్ల ఫలితములు టుండనే నమ్మకము పోయిందని, జనవరి 1 నుండి సహాయ నిరాకరణోద్యమంలో పాలొందుకు ఇతర గ్రామోద్యోగుల సంఘాలు సంసిద్ధంగా వున్నవని శ్రీ వీరభద్రరావు తెల్పారు.

"అన్ని జిల్లాలు పర్యటించాను. తమ కోర్కెలను నెరవేర్చుకొనుటకు తుది మార్గముగా సహాయ నిరాకరణోద్యమంలో చేరేందుకు గ్రామోద్యోగులు ప్రతి చోట సిద్ధంగా ఉన్నారు. ప్రతిచోట, గ్రామోద్యోగుల ఉద్యమాన్ని ప్రజలు కాకుండా బలపరచడమే కాకుండా ఆర్థిక సహాయము కూడా చేస్తున్నారు. వారపత్రాన్ని రద్దుపరచడము, జీతాలుకొద్దిగా పెంచడాలు మాత్రమే కాకుండా, గ్రామోద్యోగుల తగ్గించివేసే సమస్యకూడా గ్రామోద్యోగులకందరికీ చాలా అందోళన కల్గిస్తున్నది. ఇది జీవన్మరణ సమస్య జనవరి 1 నుండి సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించేందుకు నిర్ణయించబడినది. పూర్తయ్యాయి" అని శ్రీ కె. వీరభద్రరావు చెప్పారు.

జనవరి 1 నుండి సహాయ నిరాకరణోద్యమము ప్రారంభించేందుకు గత 24 వ తేదీ (శ్రీకాకుళంలో రాత్రి) గ్రామోద్యోగుల సంఘం ఆమోదించిన తీర్మానాలకు తగు తిప్పకుండా కట్టుబడి వుండేందుకు పరకాపూర్ కాకినాడ గ్రామోద్యోగులు మొన్న పాయంత్రం ఏకగ్రీవంగా తీర్మానించుకొన్నారు.

శ్రీ జి వీరాస్వామి అధ్యక్షతన జరిగిన కాకినాడ గ్రామోద్యోగుల సమావేశానికి 218 మంది గ్రామోద్యోగులలో 114 మంది హాజరయ్యారు.

ప్రధాని నెహ్రూకు ప్రళయభీతి లేదు!

వాకజాపి, డిసెంబరు 30: నేడిక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తున్న శ్రీ నెహ్రూ "ఫిబ్రవరిలో వస్తుందని భయపడుతున్న ప్రళయం గురించి తనకు అస్సలు భీతి లేదు" అన్నారు. "ఎందుకంటే నాకు జ్యోతిషంలో నమ్మకం లేదు. అష్టగ్రహాల కలయిక, ప్రళయం యిని నేను నమ్మను. మన భవిష్యత్తు గ్రహాల దగ్గర లేదు మన చేతుల్లో; మన చేతల్లో వుంటుంది" అన్నారు.

కెనడీ సతి భారత యాత్ర

మార్చినెలకు వాయిదా

పామ్‌బీచ్ (ఫ్లారిడా) డిసెం 30: అమెరికా అధ్యక్షుడు కెనడీ సతి శ్రీమతి జాక్వెలీన్ భారత,పాకిస్తానల యాత్రను మార్చినెల ఆరంభంవరకూ వాయిదా వేసుకొన్నట్లు అధ్యక్షుభవనంనుంచి నేడు ప్రకటించారు. మామగారు అయిన శ్రీ జోసెఫ్ కెనడీ అస్వస్థతతల్లనే మొదట్లో జనవరికి నిర్ణయించుకొన్న ఈ యాత్ర ఇట్లా వాయిదాపడినట్లు ఆ ప్రకటనలో వుంది

భారత, పాకిస్తాన్ ప్రభుత్వాల్ని సంప్రతించిన మీదటనే ఈ కొత్త నిర్ణయం జరిగినట్లు అధ్యక్షుభవనం ప్రతినిధి పీర్ సాలింజర్ చెప్పారు.

రొడీషియా కేంద్రాల్లో సమితి పరిశీలకులు

కటాంగాకు అక్రమ సైనిక సహాయం నిరోధానికి సమితి కార్యదర్శి థాంట్ పథకం

బ్రిటన్ అంగీకారానికై నిరీక్షణ

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), డిసెంబరు 31

రొడీషియాలోని కీలక కేంద్రాలలో పరిశీలకు ను నియోగించవలని ఐక్యరాజ్యసమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ కోరడంద్వారా సమితిదళాలతో పోరాడేందుకు కటాంగాకు రొడీషియానుంచి సైనికజట్లు, శకటాలు చేరుతున్నవనే ఆరోపణలను ఆయన బలపరిచారు.

శ్రీ థాంట్ మొన్న బ్రిటన్‌కు పంపిన ఒక సందేశంలో పైప్రతిపాదన చేసినట్లు నిన్న ఐక్యరాజ్య ప్రకటించబడింది. సమితి ఇట్టి ఆరోపణలు చెయ్యడం కొంచెపనేనని రొడీషియా ఫెడరేషన్ ప్రధాని చేసిన విమర్శను శ్రీ థాంట్ ఖండించారు.

కటాంగాను కలిసే రోడ్లవద్దను, కొన్ని విమానాశ్రయాలలోను సమితి పరిశీలకులను నియోగించవలసిందని శ్రీ థాంట్ బ్రిటిష్ ప్రభుత్వానికి సమితిలోని బ్రిటిష్ ముఖ్యప్రతినిధి పరిపాట్రిక్ డీన్ ద్వారా సూచించారు.

కటాంగాలో ఇటీవల జరిగిన పోరాటంలో కటాంగా దళాలకు రొడీషియా నుంచి సైనిక సామగ్రి లభించిందని, కటాంగా సైనికుల పరాక్రమం కూడా లభ్యమైనదని గత ఎనిమిది రోజులలో రెండుసార్లు సమితి బ్రిటిష్ ప్రతినిధి బరాబరికి తెలియజేసింది బ్రిటిష్ ప్రతినిధులు ఈ వీక్షణలను లండన్‌కు పంపారు

శ్రీ థాంట్ విజ్ఞప్తులనుంచి ట్యూనిస్‌లు పోలిటర్లను మరికొన్ని తాళాలని కోరినట్లు పరిశీలకులు సమితి సెక్రటరీ జనరల్ ఆరోపించారు ఇదే సత్యదూరమని శ్రీ థాంట్ బ్రిటిష్ ప్రభుత్వానికి స్పష్టంచేసినట్లు సమితిప్రతినిధి ఒకరు తెలియజేశారు తిరిగి ఆయన ఇటువంటి ఆరోపణలు చెయ్యకుండా వుండేందుకు పీలుగా రొడీషియాలో కొన్ని విమానాశ్రయాలలోను, కటాంగాను కలిసే కొన్నిరహదారి వద్దను సమితి పరిశీలకులను నియమించదగునని శ్రీ థాంట్ బ్రిటిష్ ప్రభుత్వానికి సూచించారు

నవంబర్ 24-వ తేదీన భద్రతా మండలి ఆమోదించిన తీర్మానాని కిది అనుగుణంగా వున్నదనికూడా థాంట్ విజ్ఞపరచారు. బ్రిటిష్ ప్రభుత్వ సమాధానంకోసం ఆయన నిరీక్షిస్తున్నారట.

బ్రిటన్ ఆలోచన

లండన్, డిసెంబర్ 31 రొడీషియాలో సమితి పరిశీలకుల నియామకం గురించి సమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ చేసిన కొత్త ప్రతిపాదనను బ్రిటిష్ ప్రభుత్వం సంపూర్ణంగా పరిశీలించగలదని బ్రిటిష్ కాలనీల కార్యాలయ ప్రతినిధి ఒకరు గతరాత్రి తెలియజేశారు

రొడీషియా ఫెడరేషన్ ప్రభుత్వం లో బ్రిటన్ వర్తించగలదని ఆయన వెల్లడించారు

శ్రీ థాంట్ లేఖపాఠాన్ని అభిప్రాయ సేకరణనిమిత్తం పాలిస్బరీకి అప్పుడే ప్రసారంచేసినారట.

దాడికి షోంబేదళాల సన్నాహాలు

లియోపాల్డ్ విల్లే, డిసెంబర్ 31: కటాంగా సైనికులు, కిరాయి సైనికులు ఐక్యరాజ్యసమితి దళాలపై మూడవవరుస దాడికి పెద్ద పెట్టున సర్వసన్నద్ధులు కాకున్నట్లు ఎలిజబెత్ విల్లీ నుంచి చేరిన తాజా వార్తలు తెలుస్తున్నవి.

అక్కడి తాజావార్తలు మేరకు సమితిప్రధానకార్యాలయంలో మిశ్రమ ఆందోళన ప్రకటించబడుతున్నది.

ఇంతకాలమూ షోంబేను బలపరచిన యూరోపియనులు ఇప్పుడు కాంతిక్షారిస్తున్నారని, ఇకమీదట బలపరచబోరని యాధికారికంగా తెలియవచ్చింది.

కటాంగా పార్లమెంటు సమితి ఆధీనంలోవున్న కామిలా బ్యారకులలో సమావేశం కావాలని అధ్యక్షుడు కసవుబూ నిన్న ఉత్తరువు చేశాడు. ఉత్తర కటాంగాలోని బలూబా డిప్యూటీలు ఎలుకు పోజరు కాకపోవటానికి పీలుగా ఈ ఏర్పాటు జరిగింది.

మెంటాడ గ్రామంలో అగ్నిప్రమాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 31 విశాఖపట్నం జిల్లా గజపతి నగరం పోలీసు శాఖకు చెందిన మెంటాడ గ్రామంలో నిన్న అగ్ని ప్రమాదం సంభవించి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల వున్న పాకతో పాటు 525 పాకలు దగ్ధమైనట్లు ఈక్రితి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది. భాగ్యము, కస్తూరి అనే కాకినీళ్లోట్లు తగలపడి పోయినట్లు పశువులు మరణించాయి అయితే ప్రాణ నష్టం ఏమీలేదు

వ్యక్తి నిలువునా దగ్ధం

హైదరాబాద్, డిసెంబరు 30 ఈ నెల 28 వ తేదీ రాత్రి నీతానగరం చక్కెర ఫ్యాక్టరీకి ఎదురుగా ఉన్న రోడ్డు ప్రక్క పాకలు నిప్పంటుకొని, సంభవించిన అగ్ని ప్రమాదంలో యమ్ నూరన్న అనే ఒకవ్యక్తి నిలువునా దగ్ధమైపోయాడు. మంటలు చెలరేగిన సమయంలో అతడు ఒక పాకలో పడుకొని నిద్రిస్తున్నట్లు తెలియ వచ్చింది. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు నీతానగరం ఫ్యాక్టరీ విశాఖపట్నం జిల్లాలో బాగా ప్రసిద్ధి ఉంది.

జహీరాబాద్‌లో కాల్పులు

హైదరాబాద్, డిసెంబరు 30:— జహీరాబాదులో వయ్యద్ వజీర్ అనే ఆతడు, నిన్న తుపాకితో కాల్పులు జరిపి ఇద్దరు మరణించారు వజీర్‌లాను, మహమ్మదు ఇస్మాయిల్ కు విరోధం ఉండటమే మహమ్మద్ ఇస్మాయిల్, వయ్యదు అల్లా ఉద్దీన్ మాట్లాడుకుంటూ ఉండగా, దూరం నుంచి వజీర్‌లా తుపాకి ప్రేల్చాడని చాంతో బారిడిగు తీవ్రంగాగాయపడి చనిపోయాడని సమాచారం, పోలీసులు సంటనే అక్కడ వెళ్ళి నుద్దాయిని అరెస్టుచేశారు.

వ్యవసాయం పరిశ్రమరంగాల్లో సంతృప్తికరమైన అభివృద్ధి

61 లో పరిస్థితి సమీక్ష: తోకుధరల స్థిమితత్వం: బ్యాంకు పరపతివల్ల ఎక్కువడబ్బు చలామణి

బొంబాయి, జనవరి 1:

మనదేశం 1961 లో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు రెండింటిలోనూ సాధించిన అభివృద్ధి ప్రోత్సాహకరంగానే ఉంది. పెట్టుబడికూడా మొత్తంమీద పెరిగింది.

అయితే రవాణా సదుపాయాలు, విద్యుచ్ఛక్తి సరఫరా తగినంత లేనందువల్లనూ, కొన్ని సందర్భాలలో ముడిపదార్థాలకొరత మూలంగానూ పారిశ్రామిక ఉత్పత్తిపడి కొంచెం మందగించింది. ముడిజనుము ఉత్పత్తి ఆశించిన పంథాస్థాయిలోపే ఈ పంథాస్థాయికూడా పడిపోయింది మన అవసరాలకు తగినంతగా మనదేశంలో తయారయే వస్తువులు ఎగుమతి కావలసిన మనకు ఇతర దేశాలనుంచి కావలసిన పొమ్ముకంటే మనం ఇతరదేశాలకు తెలియచేయవలసినదే ఎక్కువవుంటే పరిస్థితి ఏర్పడింది.

తోకు ధరలు ఒక విధంగా స్థిమితపడ్డాయి మొదటి అయనంలో ధరలు పైచూపు చూశాయి కాని రెండవ అయనంలో మళ్లీ కిందికి దిగివచ్చాయి ఆహార ధాన్యాలు సమృద్ధిగా పండటమే కాక, ఇతర దేశాలనుంచి విస్తారంగా దిగుమతి కావటం ఇందుకు తోడ్పడింది.

ప్రయివేటు వ్యాపారస్తులకూ, ప్రభుత్వానికీకూడా బ్యాంకు పరపతి వృద్ధి అయినందున ద్రవ్య సరఫరా బాగా హెచ్చింది

1960 జూలై నుంచి 1961 జూన్ తారీకు తీసుకొనివస్తే పారిశ్రామిక ఉత్పత్తి 15.56 పాయింట్లు హెచ్చినట్లు కనిపిస్తుంది కాని ఈ సంవత్సరం పెలవారీ లెక్కలుచూస్తే అభివృద్ధిపడ మందగించినట్లు కనపడుతుంది ఇప్పటికి లభ్యమైన వివరాలనుబట్టి 1960 మొదటి 7 నెలల్లోకంటే, 1961 మొదటి 7 నెలల్లో ఉత్పత్తి సూటిగా మెరుగుదలవంతులు హెచ్చినట్లు విదితమవుతుంది. ఇనుము, ఉక్కు, 29%, పొగాకు 24%, మోటారు కారులు 19% విద్యుచ్ఛక్తి 16%, టీ, సిగరెట్లు, బొగ్గు 11 మంచి 12% వరకూ ఎక్కువగా ఉత్పత్తి అయినాయి ప్రతి మూలు, పైరు, సబ్బు, కాగితం కాగితంఅట్టలు, సిమెంటుల ఉత్పత్తి 4 నుంచి 7% వరకూ హెచ్చింది నూలుబట్టల ఉత్పత్తి మాత్రం 2% తగ్గింది. జనపనార వస్తువుల ఉత్పత్తి 18% తగ్గింది.

వ్యవసాయరంగం

పూర్తే వ్యవసాయ ఉత్పత్తి 1960-61 సంవత్సరంలో చాలా ఆధికంగా వుండగలదని ఇప్పటి అంచనా 1958-59 లో 755 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినాయి

యు. పి. బీహార్లలో చలికి 70 మంది దుర్మరణం

లక్నో, డిసెంబరు 30: ఈ నెల 17 నుంచి, 24 వ తేదీవరకు ఉత్తరప్రదేశ్ మరియు బీహార్ రాష్ట్రాలలో సంభవించిన మరణించినవారి సంఖ్య మొత్తం 880 మంది వధించిన పశువుల సంఖ్య 472 అని తెలుస్తున్నది

ఒక్క హజారీబాగ్ జిల్లాలోనే 80 మంది మరణించారు కొన్నిపంటలకు కూడా దెబ్బతీసేటట్టు కనుపించింది. కాన్పూర్, గాజీపూర్, అలహాబాద్ జిల్లాలు బాగా యీ చలిగాలి బాధ పడ్డాయి

బీహార్‌లో

పాట్నా, డిసెంబరు 30. బీహార్‌లో 11 జిల్లాలపాటు ఉగ్రతరంగా వీచిన చలిగాలి యింకొకవారంరోజుల్లో 348 మందిని పొట్టనపెట్టుకుందని తెలుస్తోంది. ఒక వెయ్యిదాకా పశువులు కలిగింది చలి ఉగ్రతం తగ్గింది పాట్నాలో 480 ఫారన్‌హీటు వున్నది.

బెర్లిన్: రష్యా చొరవ తీసుకోవాలి

బాన్, డిసెంబరు 29: బెర్లిన్ విషయమై నిర్వహిస్తున్న అనిశ్చిత పరిస్థితిని అంతమొందించడానికి రష్యాతో సంప్రతింపులు అవసరమని తాము భావిస్తున్నట్టు పశ్చిమజర్మనీ ఛాన్సెలరు శ్రీ అడెనౌవర్ ఒకగోష్ఠిలో చెప్పారు. అయితే రష్యాయే చొరవ తీసుకుని తగు ప్రతిపాదనలు చేయాలన్న డిగాల్ వైఖరిని బలపరుస్తున్నామని తెలిపారు.

ఎద్యుచ్ఛక్తి పథకాలకు ప్రాధాన్యక్రమం

హైదరాబాద్, డిసెంబరు 30:— ఆంధ్రప్రాంతములో రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డు మంజూరుచేసిన హెచ్.టి. విద్యుత్ సరఫరా పథకాల అమలుకు ప్రాధాన్యము ఇవ్వాలని ప్రభుత్వము నిర్ణయించింది.

తృతీయప్రణాళిక క్రింద గ్రామీణ విద్యుత్ సరఫరా పథకాల అమలు విషయంలో ఇదివరకే ఉత్తర్వులు జారీ అయినాయి

మొదటిప్రణాళిక అంతము నకు విద్యుత్ ఉత్పాదనశక్తి 21,400 కిలోవాట్లనుంచి 62 వేల కిలోవాట్లకు లోడ్ డిమాండ్ 12,600 కిలోవాట్లనుండి 88 వేల కిలోవాట్లకు పెరిగింది 661 గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయబడి ప్రతి నీర్ల విద్యుత్ వాడకము 25 యూనిట్లనుండి 7 యూనిట్లకు పెరిగింది.

ద్వితీయప్రణాళికా కాలంలో 24 కోట్ల 56 లక్షల 40 వేల ఖర్చుతో 8 పథకాల అమలు ప్రారంభమైంది తృతీయప్రణాళిక కాలంలో రు 35 కోట్ల 98 లక్షల 80 వేల ఖర్చుఅయ్యే పథకాలు అమలుజరుపదలచారు ఇంగులాంపూడి పవర్ హౌస్ వద్ద 85 లక్షల ఖర్చుతో 9 వేల కిలోవాట్ల ఉత్పాదన కేంద్రము ఏర్పాటుకూడా చేరివుంది.

మొత్తము బడ్జెటు కేటాయింపులో 10% నుంచి హైవోల్టేజ్ విస్తరణ కార్యక్రమానికి వినియోగిస్తారని బెల్లీ పరిక్ష మంత్రి శ్రీ అబ్బూరి సత్యనారాయణరాజు పత్రికా ప్రతినిధులతో చెప్పారు అతిరువాతి బడ్జెటుకేటాయింపులో 15% వరకు రు 10 వేలకులోపు ఖర్చుఅయ్యే పథకాలకు ప్రాధాన్యము ఇస్తారని ఆయన తెలిపారు. ఆపైన వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుదీపాలు మిక్స్‌డ్ అడ్డిలకు ప్రాధాన్యము వుంటుందన్నారు.

అడ్వాన్సు పొందండి
300, 600 శాక 1200 రూ॥
50 నెలకు, 1 రూ॥, 2 రూ॥ చొప్పున
ప్రతి రోజూ, రెండు సంవత్సరములలో
తిరిగి చెల్లించు పద్ధతిపై పొందండి
SUJATA (Pri) LTD,
40, Kutub Road, DELHI

అద్దె కివ్వబడును
శ్రీ బసివిరెడ్డి గోదాములు కాకినాడ
తూర్పుగోదావరిజిల్లా కాకినాడ పట్టణంలో కమ్మర్షియల్ రోడ్డున ఏటివారహౌజ్ పోస్టాఫీసుకు ప్రక్కనున్న బసివిరెడ్డి గోదాములు సుమారు 4000 చ॥ అ॥ విస్తీర్ణము గలిగి మంచివసతులగల కొట్లు-ఖాళీస్థలమున్నవి. త్వరపడేవారు సౌకర్యముల తో 16-4-62 నుండి అద్దెకు ఇవ్వబడును.
వివరములు చామర్లకోట శ్రీ బసివిరెడ్డిగారి ధర్మసత్రం ట్రస్టీ గారైన శ్రీ కొవ్వూరి బాలకృష్ణారెడ్డి, ఆనరరీ (పి ఓ) కూ॥ గో॥ జిల్లా వారిచేత పొందవచ్చును
(సం) కొవ్వూరి బాలకృష్ణారెడ్డి.

బహిరంగ వేలము
గుంటూరు జిల్లా, తెనాలితాలూకా, చినరావూరు గ్రామములోని శాస్త్రి పెన్షన్ప్రొ ప్రెవయిటరు శ్రీ విష్ణుభొట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి, గవర్నమెంటు వారికి చెల్లించవలసిన లోను బాకీ చెల్లించకపోవుటచేత, వారి తాలూకా యీ దిగువ రూపుబడిన ఆస్తిని 15-1-62 తేదీన ఉ॥ 11 గంటలకు శ్రీ తెనాలి తిమాలీలదారుగారు చినరావూరు గ్రామములో బహిరంగముగా వేలము వేసెదరు గాన, పాటపాడగోరువారు పాల్గొనవలసినదిగా కోరడమయినది.
1. చినరావూరు — సం॥ సెం 232 — వార్డు 8, బ్లాకు 6 - ఎకరా 0-13 సెం॥ రెండు అంతస్థుల డాబాతో
2. చినరావూరు — సం॥ సెం 228 — వార్డు 8, బ్లాకు 6 - ఎకరా 0-05 సెం॥ ఒక డాబా
(సం) యస్ వి గురునాథరావు, తిమాలీలదారు, తెనాలి.

కావలెను
తిరుమల-తిరుపతి దేవస్థానములోని తిరుపతి లేక తిరుమల క్యాంటీనులకు వంటవారి ఖాళీలకు దక్షిణ మరియు ఉత్తర ఇండియా భోజనము మరియు తెనుబండములు చేయు అనుభవము గల బ్రాహ్మణ వంటవారిదగ్గరనుండి దరఖాస్తులను, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తిరుమల తిరుపతి దేవస్థానము, తిరుపతి, వారి చేత 15-1-62 తేదీన గాని లేదంటకు ముందుగా గాని చేరునట్లు కోరబడుతున్నవి. పిలిచి వంటవారికి దివిధిర్యముగా రూ. 3-50 లును, అతని సహాయుడికి భోజనము లేకుండా రూ. 2-50 లును ఇవ్వబడును. మంచి రకములైన కాకా హోర భోజనము మరియు తెనుబండారములు చేయుటలిగిన సమర్థత ఉండవలెను కోరబడినప్పుడు ఇంటర్వ్యూ & పరీక్షలకు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను ఎన్నుకోబడినవారు ఆర్డర్లు వచ్చిన తక్షణమే పనిలో ప్రవేశించుటకు సిద్ధముగా ఉండవలయును అభ్యర్థులు తమ వయస్సు, అనుభవముతో కూటు తాము ఇదివరలో పనిచేసిన యజమానివద్దనుండిగాని లేక తాము ప్రస్తుతము పనిచేయుచున్న యజమానివద్దనుండి గాని తమ భర్తృత్వ సర్టిఫికేటును పంపవలయును
(సం) వి అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
టి. టి. దేవస్థానములు, తిరుపతి
తేదీ 28-12-61.

స్థాపితం - 1951
గణేష్ గోల్డు కవరింగు వర్క్సు
H. O. పోలవరం, కృష్ణా.
ఈ పద్ధతిగా చేయబడిన అపలంగాను లేక కవరింగ "గణేష్ బ్రాండ్" పగలకు మా విక్రయశాలయిన క్రింది అడ్రస్సునందు గలదు, మా పగలు వాడి మన్నిక గమనించండి
47, పట్టాభి మార్కెట్టు, మచిలీపట్నం

కర్పూరము
మేలైన రకము
(ఇండియా తయారు)
పాకులు సిద్ధముగా నున్నవి,
వివరములకు:
బిడ్లెల్ సాయర్ & కో
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
20, అంగప్ప నాయక్ వీధి,
మద్రాసు — 1

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు, స్ట్రీలక్రీట్ హౌస్, 4 వ ఫ్లోర్,
దిన్‌షా బాచా రోడ్, బొంబాయి—1.
మద్రాసు/నాగపట్నం/సైయిట్స్
S. S. "మెజిఫారీ"
మద్రాసునుండి 15-1-1962 తేదీన బయలుదేరును.
నాగపట్నంనుండి 16-1-1962 తేదీన బయలుదేరును
ఇతర వివరములకు వ్రాయండి.
ఏజెంట్లు
కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కంపెనీ,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1 ‡ పండకశాలై, నాగపట్నం.
ఫోన్. నెం 22761 ‡ ఫోన్ నెం 72
తంతి "SHIPINDIA" ‡ తంతి "SHIPINDIA"

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు నెం. 61
ఈ దిగువ తెలుపబడిన పనులకు డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) (బ్రాంచి) దక్షిణ రైల్వే, గుంతకల్లువారిచేత ప్రత్యేకమైన సీలువేయబడిన టెండర్లు 22-1-1962 సా॥ 4 గంటలవరకు తీసికొనబడును.

క్రమ సెం.	పనియొక్క పేరు	డాక్యుమెంటు విలువ	ఎర్నెస్టు సొమ్ము	టెండరు ఫారం ఖరీదు
1.	బళ్ళారి-పైలు 203/15-16 వద్ద చేయదలచిన రోడ్ ఓవర్ బ్రిడ్జి.	రు॥ 72 000/-	రు. 1,800/-	రు. 10/-

టెండరుఫారములు జారీచేయుటకు ఆఖరు తేది 20—1—62 తేది మ॥ 12 గంటలు.
డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారిచేత ఎర్నెస్టుమని డిపాజిటు చేయుటకు ఆఖరు తేది: 20—1—62 తేది సా॥ 4 గంటలు.
టెండర్లు తెరచు తేది: 22—1—62 తేది సా॥ 4-30 గంటలు.
ఇతర వివరములకు మరియు టెండరు ఫారములకు వాని ఖరీదును డివిజనల్ స్టేషన్ మాస్టరు, దక్షిణ రైల్వే, గుంతకల్లు, వారికి గాని, లేక దక్షిణ రైల్వే మీద ఏ స్టేషను మాస్టరుకు గాని రు 10 చెల్లించి రశీదును డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) (బ్రాంచి), దక్షిణ రైల్వే, గుంతకల్లు, వారికి చూపించి, పొందవచ్చును

నాదబ్రహ్మత్రయంలో ఒకరైన

ముత్తుస్వామి దీక్షితులు

శివభక్తులు కాలాలమైన విరించివురమనే నగరం ఒకటి కంచికి సమీపమున వుండేది శివుని ఏకాగ్రతతో పూజించు కొలను సకుటుంబీకుడు శ్రీ వెంకటేశ్వర దీక్షితులు అవురుమందే నివసిస్తుండేవారు ఆయన సంస్కృతాంధ్రములు సమానిధి ఆయన శ్రీమతియైన భగీరథమ్మ కూడ, భర్తకు తగిన దొడ్డ యిల్లాలు వారికి సుపుత్రునిగా రామస్వామి జన్మించెను శ్రీ వేంకటేశ్వర దీక్షితులు శివుని దొడ్డ భక్తుడగుటంజేసి, ఆయన కొక శుభ దివసమున శంకరుడు స్వప్నమున సాక్షాత్కారమాయెను
"ఇక్కడ యుద్ధము రామవుది ప్రజల నీవియయ్యె అప్రమత్తుడై మేలంగుడని హెచ్చరించి, నీవును ఈ చోటును విడువు

శ్రీ
తిరువారూరు
ఎం. బాలస్వామి దీక్షితులు

మని పరమశివుడు ఈ భక్తుని ఆదేశించెను
వేంకటేశ్వర దీక్షితులు పరమేశ్వరుని వాక్కును మరు దినమే ప్రజలకు ఎరిగించి తమను భార్యా పుత్రుల సమేతముగా అచ్చోటు విడిచి, దక్షిణమునకు వచ్చెను

రామస్వామి దీక్షితులు
(1735—1817)

రామస్వామి దీక్షితులయొక్క 8 వ సంవత్సరమునకే మాతా పితరులిద్దరూ స్వర్గ మలంకరించిరి బాలునికి భగవంతుడు ఉన్నతము, ఉత్తమము అయిన గాత్రమును ప్రసాదించుటంజేసి, సంగీత విద్య నభ్యసించ దలపెట్టెను అల్లు రామస్వామి తంజావూరు (తంజావురం) వెళ్ళి అచ్చట సంగీతవిధి శ్రీ వీర భద్రయ్యవద్ద శిష్యుగా జేరెను మరింత పరిణతిని ప్రాపిణ్యమును గాంక్షించి మధ్యార్జునంలో గల ప్రఖ్యాత వేంకట వైద్యనాథ దీక్షితులకడకు పోయి ఒక సంవత్సర కాలము వీణను అభ్యసించెను
చతుర్దండి ప్రకాశ అను పుస్తకమును క్షుణ్ణముగా జదివి సంగీత పాండిత్యమును పొందెను గురువు ఆశీర్వచన బలముతో తంజావూరులో అత్యంత మన్ననను పొంది, కవేరి లను చేసెను.
అంతేగాక తంయవ అమరసింహరాజు యొక్క సన్మానమును కూడా పొందెను. జనవుటికి, ఆయనకు ఒక చింత కలిగెను 40 సం॥ వయస్సు వచ్చెను. భార్య గలదు గాని వంశోద్ధారకులు కలుగడాయెను అందులకని ఆయన భార్య సుబ్బలక్ష్మమ్మతో పుణ్యక్షేత్రముల సందర్శించ బయనమయ్యెను అట్లు పుణ్యక్షేత్రముల ఆయా దైవములను స్తుతిస్తూ, చిదంబరముజేరి శ్రీ నటరాజ స్వామిని భక్తితో కొల్చుచుండెను అక్కడకు అదే సమయమున నటరాజ సందర్శనార్థము ఒక యోగి వుంగవుడు చిదంబరనాథుడను వారు విచ్చేసియుండి, రామస్వామి గానము నకు ముగ్ధుడయ్యెను
"మీరు యిరువురును శైవేశ్వరుని కోవెలకుపోయి, 42 దినములు ఏకాగ్రతతో జాగరమును, భజనయునువేసి, శైవేశ్వరుని కొల్చిన వంశోద్ధారకుడును, ఆతంత్రదతార్కము వర్ధిలుకీర్తిని దెచ్చువాడును పుత్రుడు ఒకడు కలుగును" అని ఆ యోగి వుంగవుడు ఆదేశించెను
అతని యాజ్ఞను శిరసావహించి రామస్వామి దంపతులు ముత్తుస్వామి దీక్షితులు గుడికిపోయి, ఆ దేవుని భక్తితో కొలిచి వ్రతమును పూర్తి జేసుకుని మగుడి వచ్చిరి
వ్రతం ఆఖరి రాత్రినాడు రామస్వామికి స్వప్నము కలిగెను అందు దైవామృగమున ఒక మంచి ముత్యము దొరికి, అట్టి పుత్రుడే ఉదయించునని కూడా చెప్పినట్లయ్యెను అదే దినమున శ్రీమతి సుబ్బలక్ష్మమ్మగారికి కూడా స్వప్నమున శివుడు, పలు పుష్పదులు కనిపించి పుత్రోదయ సూచనలు కలిగెను
అంతట ఆనందముగ నాదంపతులు తిరువారూరు తిరిగి వచ్చిరి సుబ్బలక్ష్మమ్మ గర్భవతియై, మన్మథనామ సం (1775) పిల్గుణ మాస, శుక్లపక్ష శుభ తిథియందు కృత్తికా నక్షత్ర యుక్త శుభ లగ్నమందు ఒక మగ శిశువును ప్రసవించెను ఆ శిశువునకు ముత్తుస్వామియని నామకరణమిడి, 'ముద్దు సామి' యని పిలువసాగిరి ఆటు తర్వాత రామస్వామికి, తిరుచిన్నసామి, బాలాస్వామి, బాలాంబాళి అను మువ్వురు సంతతి కలిగినది సంతానమందరూ సంస్కృతాంధ్ర భాషలు నేర్చి, దిన దినప్రవర్ధమానమంది, సకల శాస్త్ర కోవిదులుగ విలసిల్లిరి ముఖ్యముగా ముత్తుస్వామి దీక్షితులు వైద్య జ్యోతిష శాస్త్రములను కూడా అభ్యసించెను

త్యాగరాజుని అనుగ్రహం

తిరువారూరియందు వెలసియున్న శ్రీ త్యాగరాజ కమలాంబల సన్నిధానమునే నిత్యమును రామస్వామి దీక్షితులు గానము చేయుచుండెడివారు శ్రీ త్యాగరాయస్వామి వీరి భక్తికి ముగ్ధుడై ప్రత్యక్షమయ్యెనని చెప్పుదురు అంతేగాక శ్రీ త్యాగరాజ అనుగ్రహము వలన రామస్వామి దీక్షితులకు గుడి ధ్వజస్తంభమునుండి బయలు వెడలు ఉత్పమున ఏ యే వాయిద్యములను ఏ యే రాగములను ఎక్కడెక్కడ, ఎప్పుడు డెట్టి తాళములతో ప్రయోగించవలెనో తెలిపెనని అనుశ్రుతి ఆవిధముగా త్యాగరాజ అనుగ్రహమున శ్రీ రామస్వామి దీక్షితులు, ఆ యా వాద్యాంద్రమ రప్పించి వారికి ఆయా మెళకువలను నేర్పుచుండెనట తిరువారూరినందు ఈ జనవాయతి పేటికిని యున్నదిట
శ్రీ రామస్వామి దీక్షితులు తన గురువు శైవ శ్రీ వేంకటకృష్ణ అనేడి మకుటముతో అనేక కీర్తనములు చేసియున్నారు
అంతియగాక వీరు హంసధ్వని రాగమును సృష్టించిన మహనీయులు ఈ రాగములోనే చాందగీయమను ప్రబంధమును కూడా వీరు వ్రాసిరి
ఒకపరి శ్రీ త్యాగరాజ ఉత్సవములకు తిరువారూరు వచ్చిన ముత్తుకృష్ణ మొదలియారు అను ధనికుడు శ్రీ రామస్వామి దీక్షితులు ఆయన కుమారుల గాన ప్రాపిణ్యమునకు ప్రతిభకు ముగ్ధుడయ్యెను తనతో మణలికి వెంచేసి కొంది దినములు తనను తరింపజేయుమని కోరెను. రామస్వామి దీక్షితులును అందుకు వల్లెయని, సకుటుంబముగ ఆ ధనికుని కోర్కె చెల్లించెను అదే సమయమున శ్రీ రామస్వామి దీక్షితుల గురువైన చిదంబరస్వాములు అట తటస్థ పడిరి వారు శిష్యుని కుటుంబమును ఆశీర్వదించి, శిష్యునికి కొంది దినములు వేదాంతార్థములను బోధించిరి వారు తిరిగి పోవుచున్నప్పుడు రామస్వామి దీక్షితులు "గురువులకు నేనేమి సేవ చేయగలవాడ"వని కోరెను అంత చిదంబరనాథులు "నీ ముద్దు బిడ్డడు ముద్దుపామిని నాతో బంపుమని" కోరెను ఈ కోర్కె రామస్వామికి పిడుగుపాటు వలె దాకెను గాని, గుర్వాజ్ఞ ధిక్కరించలేక ముత్తుస్వామిని గురువుతో పంపివేసెను ముత్తుస్వామి మాతా పితరుల ఆదేశమును, తలవును తీసుకుని చిదంబరనాథ యతీంద్రులతో పయనమై పోయెను

మంత్రోపదేశం

అనేక పుణ్య క్షేత్రములు ఆ యా దేవతలను దర్శనము జేసుకొనుచు చిదంబరనాథుల వెంట ముత్తుస్వామి చివరకు వారణాశికి చేరుకొనెను కాశీలో గంగా మధ్యత్ర స్నాన మట్టమున స్నాన మాచరించజేసి చిదంబరనాథులు, ముత్తుస్వామికి విద్యా మంత్రమును ఉపదేశించిరి ముత్తుస్వామి ఈ మంత్రమును బహు శ్రద్ధతో 7 సం॥ రములు పీఠాగ్రతతో జపించెను అదేసమయమున ఆయనకు హిందూస్తాని సంగీతమునై ఎనలేని మక్కువ కలిగి, దానిని అభ్యసించెను అందలి మార్మ్మ మర్మములు లాయనకు కరతలామలకములయ్యెను
ఒక శుభ దినమున శ్రీ చిదంబరనాథులు శిష్యుని బిలిచి, "వత్సా! నీవు సిద్ధిపొందితివి మరల మాతాపితురులకడకుబోమ్మని" యాశీర్వదించెను అప్పటికి శిష్యుడు కదలడయ్యెను అంతట ఆయన "నీవు నీ తల్లి దండ్రుల యాశీర్వచనమును స్వీకరించి, అటమండి తిరుత్తణికిపోయి, సుబ్రమణ్యేశ్వరుని ధ్యానించవలసినదని పలికెను అప్పటికిని ముత్తుస్వామి యట్టే నిలబడియుండుటచే అందలి అంతరార్థమును గురువు గ్రహించి, "పరే! నీ మంత్రసిద్ధిని మూడువు గంగలో స్నానమాడి శుచివై రమ్మని" పంపెను
ముత్తుస్వామి తన యిష్టకామిత మీడేర్చు మని వరదేవతను గోరి నీట మునిగి లేచెను ఆయనకు వరదేవత యనుగ్రహమున దీజాక్షర శుచితమైన దివ్య వీణ లభించెను ఆనందము పట్టలేక ముద్దుస్వామి గురువులకడకు పరుగెత్తెను వీణే నాయన పాదములకడ వుంచి సాష్టాంగపడి ప్రణామము చేసెను "అమర నాథ బ్రహ్మగా పేర్గాంచెను.

సుప్రసిద్ధ గాయకత్రయంలో (త్యాగరాజు, శ్యామశాస్త్రి) ఒకరైన శ్రీ ముత్తుస్వామి దీక్షితులు.

గురువు చిదంబరుని నిర్యాణము

చిదంబరనాథు లొకనాడు తనకు అంత్య కాలమాసన్నమై నదని చెప్పిరి శిష్యులందరును ఎంతగానో ఖేదపడిరి గురువుల నిర్యాణము పిదప శిష్యులు వారికి స్మారక మందిరముగ నిలిచే సమాధిని వెంకట్పిరని అది నేటికి కాశీ నగరమున గలదని చెప్పుదురు
ముత్తుస్వామి బహుప్రసిద్ధి పొంది పిదప పవిత్రముగా తిరువారూరు చెర్చి కొన్ని దినములు గడిపెను ఆటు తర్వాత తమ్ముడు బాలస్వామితో తిరుత్తణిపోయి బాలసుబ్రమణ్యుని కొలిచి పరమ భక్తునిగా, సంగీత విద్వాంసునిగా పేర్గాంచెను.

విద్య" నీకు అలవడెనని వారు శిష్యుని ఆశీర్వదించి లేవనెత్తిరి.

త్యాగరాజు, శ్యామశాస్త్రులు, శ్రీ ముత్తుస్వామి దీక్షితులు ఈ ముగ్గురూ సంగీత శాస్త్రవిధులనీ, సంగీతరీతియనుని యావద్భారతదేశమూ గుర్తించింది ఈ త్రిమూర్తులలో ఒకరైన శ్రీ ముత్తుస్వామిదీక్షితుల దివ్యజీవిత చరిత్రను ఈ వ్యాసం సంగ్రహంగా తెలియజేస్తుంది.

క్రీడలు
భారత తొలి ఇన్నింగ్స్ 380 పరుగులకు పూర్తి
కలకత్తా టెస్టులో బోర్డే, మెహ్రా, పటౌడీ నవాబ్‌ల ప్రజ్ఞ
కలకత్తా, డిసెంబర్ 31:
భారత ఇంగ్లండ్ జట్టులకు ఇక్కడ జరుగుతున్న నాల్గవ టెస్టు క్రికెట్ పోటీలోని భారతజట్టు తొలి ఇన్నింగ్స్ 380 పరుగులకు పూర్తిఅయింది మధ్యాహ్న విరామసమయం తర్వాత, ఒక గంటకు అంతా అవుటయ్యారు.
మధ్యాహ్నభోజన విరామ సమయానికి భారత్ ఆరువికెట్ల నష్టానికి 310 పరుగులు గావించింది. హైదరాబాద్ ఆటగాడు శ్రీ ఎమ్. ఎల్. జయసింహ 37 పరుగులుచేసి ఔటయినారు.
నిన్న సాయంకాలం ఆట ఆపునాటికి సరికి భారత్ పదివికెట్ల నష్టానికి 321 పరుగులు గావించింది.
శేటి మధ్యాహ్న శిక్షారు వివరమిది.
భారత్ మొదటి ఇన్నింగ్స్-ఆరు వికెట్లకు 310 పరుగులు
[కంట్రాక్టర్ (బి) స్మిత్-4 మెహ్రా (బి) బార్బిట్ (బి) లాక్ 62 మంజ్రేకర్ (బి) ఆల్లెన్ 24; పటౌడీనవాబ్ (సి) లాక్ (బి) ఆల్లెన్-64, ఉమ్రిగర్ సి స్మిత్ (బి) అల్లెన్-36, ఎమ్ ఎల్ జయసింహ 37 బోల్డ్ (ఔట్ కాలేదు) 65 దురాని (ఔట్ కాలేదు) 14]

తిరుపతి ఎథ్లెటిక్స్
మైసూర్ మహిళల గెలుపు
తిరుపతి, డిసెంబరు 30 : ఇక్కడ జరుగుతున్న అఖిలభారత విశ్వవిద్యాలయ ఎథ్లెటిక్ పోటీలలో నేడు రెండవరోజున మైసూర్ మహిళలకు కొన్ని విజయములు సిద్ధించినవి
బ్రాడ్ జంప్‌లో మైసూర్ శ్రీదేవి కారిణులు ఎమ్ జి. రమణి, కృష్ణ బ్రహ్మానందం, ప్రథమద్వితీయస్థానాలు వహించారు. డిస్కస్ త్రోలోను, షాట్ పుట్‌లోను కన్నమ్మ (మైసూర్) విజయ మొందారు.
పురుషులకు హైజంప్, బ్రాడ్‌జంప్, 800 మీ, 200 మీ, 1500 మీటర్లు పరుగు, జావెలిన్ త్రో, హామర్ త్రోలలో పోటీలు జరిగినవి కాని ఆంధ్రప్రదేశ్ వారెవ్వరూ తృతీయస్థానమైనా వహించలేదు.

1 వికెట్‌కు 38: టీ స్కోరు
కలకత్తా, డిసెంబర్ 31 ఇక్కడ జరుగుతున్న నాలుగవ టెస్టుపోటీలో ఎం సి సి జట్టు టీవేళకు 1 వికెట్ నష్టానికి 38 పరుగులుచేసింది భారత తొలిఇన్నింగ్స్ అంతర్జాతీయ 380 పరుగులకు పూర్తి అయింది

రంగా యోగాసన ప్రదర్శనలు
రాజధానిలో
హైదరాబాదు, డిసెంబరు 30 — సుప్రసిద్ధుడైన వయిటీ లిఫ్టర్, యోగాసన ప్రవీణుడు డాక్టర్ వి పి రంగా (పటమట విజయవాడ) ఇటీవల ఇక్కడి ఆకాశవాణి క్లబ్‌లో వ్యాయామ యోగాసన ప్రదర్శనలు జరిపి సదస్యులకు మిభ్రాంతి కలిగించారు. కంఠంపై కంటాలు, అద్దాపైకెలుపై కీటుపు సూర్యనమస్కారాలు ఇంకా అనేక రకాల ప్రాచీన, ఆధునిక వ్యాయామ, చిత్ర ప్రదర్శనలు చేశారు

గుంటూరు జిల్లా క్రీడోత్సవం
నారాయణ స్వామికి ఛాంపియన్ షిప్
గుంటూరు, డిసెంబరు 29 గుంటూరు జిల్లా గేమ్సు, స్పోర్ట్సు కమిటి ఆధ్వర్యాన 26 వ యిద్దుట పోలీసు పెరేడ్ గ్రౌండ్సులో క్రీడోత్సవము అతి వైభవముగా నిర్వహింపబడినది అనేక విద్యా సంస్థలు, ప్రముఖ సంస్థలు పోటీలలో పాల్గొన్నవి యీ క్రీడోత్సవాన్ని పండాలాది క్రీడాభిమానులు తిలకించారు హిందూ కాలేజి ఫిజికల్ డైరెక్టరు శ్రీ జి బి నరసింహారావు, అసిస్టెంటు ఫిజికల్ డైరెక్టర్ శ్రీ వై బలరామ మూర్తి గారలు యీ కార్యక్రమాని కంతో దోహదంచేశారు
'జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి పున్నయ్య యీ క్రీడోత్సవాన్ని ప్రారంభించారు జిల్లా కలెక్టరు శ్రీ కొణకుమార్ గారు అధ్యక్షత వహించారు, శ్రీమతి కొణకుమార్ గారు బహుమతులు పంచిపెట్టారు
జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ వి శేరభాకారిగారు స్వాగత పదవనములు పలికి తమని వేదిక సమర్పించారు
పతాకాధ్యక్షులు జిల్లా కలెక్టరు శ్రీ కొణకుమార్ గారు తమ ప్రసంగంలో పాస్కోటు లాలుకు, వాలీబాలు సు రెండు ట్రోఫీలు సెలకొల్పటం భాగుంటుందని సూచించారు అందుకు పొగాకు పంపులవారిని క్రీడాభిమానులను సహాయం అపేక్షించవచ్చునని సూచించారు జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ వి శేరభాకారిగారు వందనములు సమర్పించారు.
ఎథ్లెటిక్స్‌లో వరయోజనములలో శ్రీ కె. వి నారాయణస్వామి (గుంటూరు వైద్యకళాశాల విద్యార్థి), యువకులలో శ్రీ హెచ్ సోమయ్య (గుంటూరు ఎనుమూర్ ఎథ్లెటిక్ అసోసియేషన్) ఛాంపియన్ షిప్‌లు సాధించారు

సత్యనారాయణ, వెంకట్రామ్ గెలుపు
రాజమండ్రి పోటీలు
ఫలితాలు
(స్వకీయ విలేఖరి)
రాజమండ్రి డిసెంబరు 29 రాజమండ్రి హిందూ సమాజమువారిచే ప్రతియేటా నిర్వహింపబడే ఆటలపోటీలు (టెన్నిసు-మూకరు-బిలియర్డ్సు) 27 తో అన్ని ఆటలలోనూ కడపటి ఆటలయిపోయినవి,
27 సాయంత్రం మున్సిపల్ చైర్మన్ శ్రీ నిడుదవోలు వెంకట నరసింహం అధ్యక్షతను జరిగిన సభలో గెలిచిన వారికి బహుమతి ప్రధానం జరిగింది
సమాజ కార్యదర్శి శ్రీ చింతలూరి జానకిరామయ్య (అడ్వొకేటు) తమ రిపోర్టు మెంటు నిర్వహణ జమా ఖర్చుల లెక్కలు వార్షిక నివేదిక చదివి సమర్పించారు.
ఫలితాలు
టెన్నిసు సింగిల్సు ఫైనల్సు శ్రీ కె వి, సత్యనారాయణ (ఆంధ్ర జిమ్కానా విజయవాడ) శ్రీ కె రాధారమణరావు పై 7-5-6-1, 6-4 గేములతో జయించారు
డబుల్సు క్రీయుతులు కె వి సత్యనారాయణ కే రాధారమణరావు (ఆంధ్రాజిమ్కానా-విజయవాడ) వారు శ్రీ ఎస్ వెంకటాద్రి కొంతారావు గార్లపై (6-1, 6, 2, 6-8) గెలిచారు
మూకరు శ్రీ వి, వెంకటరావు (కిర్మాషెల్-రాజమండ్రి) శ్రీ ఆర్ యూదనగిరి (సికిందరాబాగు రైల్వే) మ 81-28, 64-15 68-49 54-60, 48-56 45-64 52 82 పాయింట్లలో జయించారు
బిలియర్డు ఆటలలో శ్రీ వెంకట్రామ్ రాజు ఉన్నతంగా ఆడారు కాని ప్రత్యర్థి పుంజాలని తుదివరకూ జయం వరిచి అనే సంజీవంలో వుంచి చాల ప్రజ్ఞతో చాకచక్యంతో దీర్ఘకాలం పోటీచేశారు
బిలియర్డ్సు-శ్రీ వి. వెంకట్రామ్ శ్రీ ఆర్ కృష్ణారావు (సికిందరాబాదు) రు 1004 71, 921-63 పాయింట్లతో ఓడించారు.

సమితుల్ని స్వార్థానికి వాడితే పంచాయతీ లక్ష్యానికే దెబ్బ

గవర్నర్ హెచ్చరిక: కైకలూరు కొల్లేరు ప్రాంతాలలో సచార్ దంపతుల పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) మోటూరు, డిసెంబరు 30

పంచాయతీసమితులలోని సభ్యులు సమితులను తమ స్వప్రయోజనాలకు వినియోగించుకోరాదనీ, ఇది జరిగేపక్షంలో పంచాయతీరాజ్యస్థాపనలక్ష్యమే దెబ్బతింటుందని నిన్నపాయంకాలం మోటూరు పంచాయతీసమితి సభ్యులసభలో మాట్లాడుతూ రాష్ట్రగవర్నరు శ్రీ భీమసేన్ సచార్ హెచ్చరించారు.

నేడు గవర్నరు దంపతులు విజయవాడకు 80 మైళ్లు దూరంలోని ఉప్పుటేరు వంతెనను, ఉప్పుటేరు విస్తరణ పథకాన్ని చూసి, మోటూరు వచ్చారు
ఉప్పుటేరు వంతెనవద్ద శ్రీ సచార్‌కు పి డబ్ల్యు డి సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ టి భావన్నారాయణ స్వాగతం చెప్పారు, అనంతరం గవర్నరు దంపతులు లాంచిలో ఉప్పుటేరు విస్తరణ పథకాన్ని పర్యవేక్షించారు
కొల్లేరు సరస్సులోనికి 2120 చదరపుమైళ్ల ప్రాంతంనుంచి వచ్చే వీగ ఉప్పుటేరుగుండా సముద్రంలోని పోవలసివుంది. ఇందుకు ఖుడిమేరు, తమ్మిలేరు, ఎర్రకాల్వల నీటిని మళ్లించవలసి ఉన్నది కృష్ణానదిలోనికి ఖుడిమేరు నీటిని మళ్లించే రు 57 లక్షలు విలువ పథకాన్ని పూర్తి చేశారు ఈ మళ్లింపు ఫలితాలు తేలేవరకు ఖుడిమేరు పైన రు 94 లక్షలతో నిర్మించదలచిన రిజర్వాయరు కట్టడాన్ని నిలుపుచేశారు
తమ్మిలేరు నది గు 1½ కోట్ల ఖర్చుతోను, ఎర్రకాల్వకు రు 86 లక్షలు ఖర్చుతోను రిజర్వాయర్లను నిర్మించే పథకాలు పరిశీలనలో ఉన్నాయి ఉప్పుటేరును ఆనుకుని యిప్పటికి రెటంపు నీటిని ప్రవహింప జేయడానికి వీలుగా ఉప్పుటేరును వెడల్పు చేయడానికి, లోతుగా తవ్వడానికి రు 185 లక్షల అంచనాతో ఒక పథకాన్ని రూపొందించారు ఈ పథకంలో రైల్వే వంతెనకుండి కొండంగి లాకువరకు గల ఆరు మైళ్లలోను పని చురుకుగా సాగుతోంది ఈ పథకాన్ని గవర్నరు తిలకించారు.
తిర్వాతి కైకలూరు రహదారి బంగళాలో విశ్రాంతి తీసికొన్నారు ఇక్కడ కాపవసభ్యుడు శ్రీ కమ్మిల అప్పారావు, కైకలూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ నంబూరి రామభద్రరాజు, మండపల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ బొప్పన శ్రీ గోపేశ్వర రావు, కైకలూరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ తెంటు సత్యనారాయణ, తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గడుసుకూటి శ్యామలరాజు, తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సురకూడి కృష్ణమూర్తి, జిల్లా వ్యవసాయ కూలీసంఘ కార్యదర్శి శ్రీ అట్లూరి పూర జలపతిరావులు గవర్నరు ఇంటర్వ్యూ ఇచ్చారు
"తాడివాడలో గవర్నరుకు పంచాయతీ అధ్యక్షుడు స్వాగతపత్రం సమర్పించారు ఆలపాడు, తాడివాడలమధ్య రోడ్డు నిర్మాణం చేయవలసినదిగాయిపత్రంలో పేర్కొన్నారు విద్యార్థులకు మిఠాయిలు పంచడానికి గవర్నరు రు 25 లను ఉపాధ్యాయునికి ఇచ్చారు.
కైకలూరులో తాలూకా కాంగ్రెసు గవర్నరుకు సమర్పించిన స్వాగత పత్రంలో బుడమేరు ముంపునివారణకు సత్వరమే మళింపు పథకాన్ని అమలు చేయవలసినదనీ, వరదనీటి ప్రవాహానికి పోలరాజు మురుగుకాల్వ మొదలైన వాటిని మరమ్మతు చేయవలసినదనీ కోరారు
పోలరాజు కాల్వపై వంతెనకు రు 1 లక్ష కాగలదని అంచనా వేశారనీ, సమితికి దీనిని అమలుచేసే ఆర్థికస్తోమతు లేదందు ప్రభుత్వమే దీనికి పూనుకోవాలని మండపల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు గవర్నరుకు తెలిపారు
చివ, పెదపేడ గ్రామములపై వంతెనలను ప్రభుత్వం కట్టేటట్లు చూడమనివైకూడు పంచాయతీ కోరినది
కృష్ణాజిల్లాలో హరిజనుల యిళ్లకు రు 6 లక్షలు కేటాయించామని, కూలీలకు మంచిరేట్లు ఏర్పాటు చేయమని తాలూకా కమ్యూనిస్టుపార్టీ కోరింది
మహిళామండలి భవనం: లలితాసచార్ ప్రారంభం
కైకలూరులో శ్రీమతి కూకంటి హైమవతమ్మ మహిళామండలి భవనానికి శ్రీమతి లలితాసచార్ ప్రారంభోత్సవం జరిపారు. ఈ భవనానికి అయిన రు 6 వేలలోను సగం ఖర్చును శ్రీమతి హైమవతమ్మ విరాళంగా యిచ్చారు తక్కిన సగంఖర్చును ప్రజలు వసూలు చేశారు మండలిలో 42 మంది సభ్యులున్నారు మండలి అధ్యక్షురాలు శ్రీమతి మిన్నతి మంగతాయారమ్మ కార్యదర్శి శ్ర

గోవాపై చర్యవల్ల భారత తటస్థ విధానం మారలేదు

విమర్శకులకు శ్రీ నెహ్రూ స్పష్టీకరణ: ఏకూటాలలో చేరబోయేదిలేదని హామీ

వారణాసి, డిసెంబరు 31 — గోవాలో భారతదేశం తీసుకున్న చర్యవల్ల దేశం, తన శాంతియుత విధానంనుంచి తిరిగిపోయినట్లు కాదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ మరొక సారి స్పష్టం చేశారు

ఏ కూటమితోను చేరని భారత తటస్థ విధానాన్ని సమర్థిస్తూ "మన విధానం దృఢమైనది మనము దానినే అంటిపెట్టుకొని ఉంటాము' అన్నారు

ఈ తటస్థవిధానం భారతదేశానికి క్రొత్త విమీ కాదనీ, యీ దేశం యొక్క ప్రాచీన సంప్రదాయాలలో దానికి పుట్టాది నిర్వడి ఉన్నదనీ పండిత మదన మోహన్ మాలవియా శతజయంత్యుత్సవాల సందర్భంలో తొలిఘట్టం ఆదివారోజు సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని చెప్పారు కాశీ హిందూ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన యీ ఉత్సవానికి అనేకమంది జనం వచ్చారు

"ఏ కూటమితోను పొత్తులేని తటస్థ విధానం ఉత్తమమైనదనే ఉద్దేశ్యంతో దేశం యీ విధానాన్ని అవలంభించింది

"మనదేశం ఏ కూటమితోను చేరదు ఏ దేశంతోను సైనిక ఒప్పందాలు కుదుర్చుకోదు భారతదేశం ఏదో ఒక కూటమిలో గనుక చేరినట్లయితే తన స్వంతి నిర్ణయాలను స్వేచ్ఛగాను దృఢంగాను తీసుకోలేదు

దేశం తన వ్యవహారాల్లో నిజాయితీగా ఉంటూ యితర వ్యవహారాల్లో కోశ్యం చేసుకొని తటస్థ విధానాన్ని అనుసరిస్తున్నందువల్ల ప్రపంచదేశాల్లో సమస్త తమ గౌరవప్రదము అయిన స్థానాన్ని పొందింది అని ప్రధాని చెప్పారు

'మనచుట్టూ మనము కోవాలని ఎవరికీ సలహా లివ్వము మన సలహా కావాలని కూడను అహ్వానించినవారికి సలహా యిస్తాము' అన్నారు

కుల, మత, ప్రాంతీయ, వర్గ, భాషా తత్వాలను ఆయన మనిషితింగా విమర్శించారు దేశ పురోభివృద్ధికి అని ప్రధాన ప్రతిబంధకాలుగా ఉన్నాయన్నారు

జాతీయభావానికి కుల తత్వానికి పొత్తు కలియదని చెప్పుతూ జాతీయ భావాన్ని పటిష్టం చేయాలనుకునే పక్షంలో యీ విధమైన పాంథిక దోషములు అన్నిటికీ స్వస్తి చెప్పవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు

పండిత మదనమోహన్ మాలవియాను కొనియాడుతూ ఆయన స్థాపించిన విశ్వవిద్యాలయమే ఆయనకు సజీవమైన స్మృతి చిహ్నమని ప్రధాని అన్నారు. ప్రాచీన భారతీయ సంస్కృతిలోని ఉత్తమ సంప్రదాయాలను పునరుద్ధరించటమే యీ విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన మాలవ్యాజీ ప్రధానలక్ష్యం అనీ శ్రీ నెహ్రూ వివరించారు

ఈ విశ్వవిద్యాలయ స్థాపనలో దేశం యొక్క ఉమాత్తర సంప్రదాయాలను పాశ్చాత్యదేశాల్లోని ఆధునిక విశ్వవిద్యాలయాలతో మేళవింపజేయాలని కూడా పండిత మాలవియా పంకల్పించినట్లు ప్రధానమంత్రి చెప్పారు.

పాంథికంగాను, రాజకీయంగాను దేశపునర్నిర్మాణంలో పండితమాలవియా నిర్వహించిన పాత్రను జ్ఞప్తికి తెస్తూ మాలవ్యాజీ గొప్పజాతీయుడు, గొప్పదేశభక్తుడు, గొప్పరాజనీతి జ్ఞానుడు, గొప్ప మతిజాతీయుడు విద్యావేత్త అని శ్రీ నెహ్రూ తెలిపారు

సుగుణసంపత్తిని పెంపొందించుకొనవలసిన అవసరాన్ని గుర్తించవలసిందిగా అభ్యర్థులని, ప్రజలను కోరుతూ ఆయన మనుషులుగాఖని అనీ, ఆయన విజయాలను దృష్టిలో ఉంచుకొని ఉత్సాహ వేళాలతో కృషి చేయాలని గూడా ఆయన కోరారు

స్వాతంత్ర్యోద్యమం పోరాటంలో మూలస్థానీయ అనేక అమూల్యమైన సలహాలను యిచ్చిన జ్ఞానంటూ ఆయనపాత్ర అమోఘమైనదని అతివాదులకు మితవాదులకు ఆయన సారథిలాంటి వారనీ శ్రీ నెహ్రూ తెలియజేశారు.

పండితమాలవియా అంతటి సమాతిసామాచారసంపన్నుడు డైనప్పటికి ఏ మతాన్ని ద్వేషించి ఉండలేదన్నారు

ఈ సందర్భంలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ శ్రీపురుషోత్తమ్‌దాస్ టాండన్, భారతదేశంలోని బ్రిటిష్ హైకమీషనర్, రాజకుమారి అమృత్ కౌర్ డా. పి పి రామస్వామి అయ్యర్ లో సందేశాలు పంపించారు

పిమ్మట కాశీ విద్యాపీఠంవద్ద ఏర్పాటుచేయబడిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ గోవా సమస్యను శాంతియుతంగా పరిష్కరించటానికి సర్వ విధాలా యత్నించామనీ కానిపరిస్థితులు సంఘటనల ప్రభావంవల్ల యీ చర్య తీసుకోవలసి వచ్చిందనీ ప్రధానమంత్రి వివరించేశారు

భారతదేశం కనక సమయానికి చర్య తీసుకోనట్లయితే పోర్చుగీసు వారు, గోవా, డామన్, డయ్యాలను ధ్వంసం చేసి ఉండేవారన్నారు

స్వతంత్రపార్టీ విమర్శిస్తూ అపార్టీకి ఒక నిర్దిష్టమైన లక్ష్యము, విధాన మనేది ఏదీ లేకున్నారు

జాలపన ప్రణాళిక అభరుకు దేశం ఆహారవిషయంలోను తడితిర అవసరాలలోను స్వయంసమృద్ధం కాగలదని ప్రధాని చెల్లడించారు

వచ్చే ఎన్నికల్లో వ్యక్తులను మాడకుండా కాంగ్రెసు అభ్యర్థులను బలపరచి కాంగ్రెసు సంఘమ పటిష్టం చేయవలసినదిగా ఆయన ప్రజలను కోరారు.

జనవరి 1-న హైదరాబాద్‌కు మొరార్జీ రాక

హైదరాబాద్, డిసెంబరు 30 — కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, ప్రైవేటు విమానంలో జనవరి 1 తేదీ ఉదయం 7-30కి ఇక్కడికి వస్తారు అరోజు సాయంత్రం 5 గంటలకు అ. భా. పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభిస్తారు ప్రతాపగిర్జీ కోటీవద్ద బహిరంగసభలో ప్రసంగిస్తారు మరి వారు గాయంపేటలో కార్యకర్తల సమావేశంలోనూ, సాయంత్రము 4 గంటలకు సిద్ధిపేటసభలోనూ ప్రసంగిస్తారు ఈసభకు ముఖ్యమంత్రి అధ్యక్షత వహిస్తారు

జనవరి 3 వ మధ్యాహ్నం 12 30 గంటలకు ప్రైవేటువిమానంలో మొరార్జీ పాట్నా వెడతారు

తాత్కాలిక ఉద్యోగులు

తొలగించే ఉత్తరులు ఆపాలని విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 30 — అవసరాన్నిబట్టి తాత్కాలికంగా నియమించిన ఉద్యోగులందరిని 1-1-1962 తేదీనుంచీ, ఉద్యోగాలనుండి తొలగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను అమలు జరపకుండా నిలపాలని, హైదరాబాద్ జాతీయ కాలేజీ ఉద్యోగుల కేంద్రసంస్థ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు నిన్న ముఖ్యమంత్రిని కలుసుకుని విన్నవించారు

వీరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కూడా కలుసుకుని తమ తాత్కాలిక ఉద్యోగులను తొలగించవద్దని అర్థించారు

పదివాలయంలో పని చేస్తున్న ఈ బాధిత ఉద్యోగులకు ప్రత్యేకంగా టెస్టు పెట్టవచ్చని సూచించారట తాత్కాలిక ఉద్యోగులందరినీ అక్టూంతం జనవరి 1 వ తేదీకేయాలనీ, పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఎంచిన అభ్యర్థులకు ఉద్యోగా లివ్వాల్సిన అవసరాన్ని బట్టి ఎదో కొద్దిమందిని తీసివేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పారు ఆ విధంగా అన్ని శాఖలకు ఉత్తర్వులు పంపుతామనికూడా ఆయన హామీ ఇచ్చారు

ఉద్యోగుల పంఘకార్యవర్గం, పరిస్థితులు చర్చించడంకొరకు త్వరలో సమావేశమౌతుంది

గుంటూరుహోటల్లో యువకునిఆత్మహత్య

జీవితంపై విరక్తి

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, డిసెంబరు 30 మెట్రో హోటల్‌లో నిన్న జంధ్యాల వెంకటపతి సోమయాజులు అనే 28 ఏండ్ల యువకుని మృతిదేహం కనుపించింది ఇతను శ్రీ భాగవత శాస్త్రిగారి కుమారుడు

మొక్కలకు పుపయోగించే విషపూరితమైన "ఎండ్రిన్" అనేమిక్ష్చర్‌ను ఒకటి, లేఖ ఒకటి, ఆతనివద్ద దొరికాయి జీవితంపై విరక్తి కలిగి పంగువ తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఆ లేఖలో వ్రాసివున్నది ఇతను పెనుమరోజాలో ఆగది అద్దెకు తీసుకున్నాడట.

మర్నాడు ఆదివారం నిన్న ఉదయం గది పూజేందుకు బ్రహ్మచారి రాగా ఎంతిపిలిచికీ లోపలనుంచి జవాబు రాలేదు వెంటనే అతను యజమానికి చెప్పాడు ఆయనవచ్చి కిటికీనుండా చూడగా మృతిదేహం కనుపించింది పోలీసులకు కబురుచేయగా వారొచ్చి తలుపులు బద్దలుకొట్టి ప్రవేశించారు.

కేవపంచాయతీదారులు దీనిని ఆత్మహత్యగా నిర్ణయించారు

ఇతనికి ముగ్గురు అక్కచెల్లెండ్రు, ఇద్దరు అన్నదమ్ములు

ఇబ్రహీంపట్నంలో పశువైద్యశాల

నూతన భవనాలకు ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 27. ఇబ్రహీంపట్నంలో రు 10500 ఖర్చుతో నిర్మించిన పశువులచికిత్సశాల భవనాలకు రాష్ట్రపశు పోషకశాఖ డైరెక్టరు ఈనెల 24 వ ప్రారంభోత్సవంచేస్తూ సమితి అధ్యక్షుడు పశుచికిత్సశాల నిర్మించడం తెలంగాణాలో ఇదే మొదటిదన్నారు రైతులు దీని ప్రయోజనాలను పొందవలసిందిగా విజ్ఞప్తిచేశారు జంట నగరాలకు ఈ గ్రామం దగ్గరగా వున్నందున పాలసేకరణ కేంద్రాన్ని తెప్పించుకోవలసిందిగా సూచించారు

పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ ఎ అనంతరెడ్డి స్వాగతమిచ్చారు. హైదరాబాదు జిల్లాకలెక్టరు అధ్యక్షత వహించారు.

వార్తాసేకరణ సౌకర్యం

పత్రికాప్రతినిధులకు అవకాశం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 28 విశ్వసించదగిన సమాచారాన్ని గురించి వాస్తవవివరాలను సేకరించడానికి పత్రికా ప్రతినిధులకు ఇకముందునుంచి ప్రభుత్వ సచివాలయాలలోని వివిధశాఖల అధిపతులను కలుసుకొని తెలుసుకోడానికి అవకాశాన్ని కల్పిస్తున్నారు.

ఇంతకుముందు పత్రికావిలేఖరులకు సమాచారాలను అందించడానికి వీలులేదని ఆయా అధికారులను ప్రభుత్వం ఆదేశించింది పత్రికాస్వాతంత్ర్యానికి అడ్డుగా నిలుస్తుందని, దానిని తొలగించాలని పలువురు పాత్రికేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ఇప్పుడు ఆ ఆంక్షలన్నీ సవరిస్తూ త్వరలో ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తుంది.

భారత్‌పై సమితి చర్యతీసుకొనలేకపోవడం శాంతికి ముప్పుటు!

స్టీవెన్సన్ గగ్గోలు: కెనెడీకి నివేదిక

వాషింగ్టన్, డిసెంబర్ 30:

భారతప్రభుత్వం గోవాను సైనికచర్యద్వారా కలుపుకొనడంపై ఎక్యరాజ్యసమితి ఎట్టి చర్య తీసుకొనలేకపోవడం సమితి బలహీనతకు నిదర్శనమని, ప్రపంచశాంతికి ముప్పు ఏర్పడగల అవకాశం అందులో కలదని సమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీకి 1961 లో ఐక్యరాజ్య సమితి కృషిని సమీక్షిస్తూ అందజేసిన నివేదికలో శ్రీ స్టీవెన్సన్ పై విధంగా పేర్కొన్నారు అధ్యక్షుని కార్యాలయం ఈ నివేదికను నిన్న విడుదల చేసింది

శ్రీ స్టీవెన్సన్ తన నివేదికలో ఇంకా క్రింది అభిప్రాయాలు వెలిబుచ్చారు

"గోవాపై సాయుధ ముట్టడి జరగడం, దానిని పక్షాలలో సమర్థించడం భద్రతామండలి ఎదుర్కొనలేకపోవడం చూడబోతే కొన్ని రాజ్యాలు ప్రపంచంలో ఒకభాగంపట్ల ఒక విధానం లేదా ఒకవర్గ రాజ్యాలపట్ల ఒక పద్ధతి, మరొకవర్గ రాజ్యాలపట్ల మరొకపద్ధతి అనుసరించే ప్రమాదస్థితి కొనవస్తున్నది

"ఇటువంటి ద్వంద్వ విధానానికి సమితి అనుమతిస్తే ప్రపంచశాంతికేకాక సమితికి ముప్పువాటిల గలదు"

గోవానుంచి ఇనుము మాంగనీస్ ఎగుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 28 గోవానుంచి ఇనుము, మాంగనీస్ ఖనిజాలను ఎగుమతి చేయడానికి లోగడ పోర్చుగల్ ప్రభుత్వ హయాంలో జపాన్ జర్మనీలతో చేసుకున్న ఒప్పందాలను పాటిస్తామని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ పత్రికావిలేఖరులు సమావేశంలో హామీ ఇచ్చారు

ఈ గనులు ప్రైవేటు సంస్థలకు చెందినవని అవిడంచేత, ఈ ఒప్పందాల విషయంలో పోర్చుగీస్ ప్రభుత్వప్రతినిధి ఏమీలేదని నెహ్రూ చెప్పారు

ఈ ఖనిజాల ఎగుమతివల్ల వచ్చేడబ్బు, భారతదేశానికి చెందుతుందా లేక పోర్చుగల్‌కు చెందుతుందా అని అడగా, ఎగుమతిదారులను రిజర్వ్ బ్యాంకుతో భాగా పెట్టుకోవలసిందిగా కోరడమైందని ప్రధానమంత్రి తెలియచేశారు

చేతబడి చేసినందుకు హత్య

నేరం ఋజూకారాందున ముద్దాయిల విడుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 30 చిన్న హనుమయ్య అనేవ్యక్తిని చేతబడి చేస్తున్నాడు అనేసెపంపై పెద్దహనుమయ్య మరో ఎనమండుగురు కిలిసి చిన్నహనుమయ్యను 24-9-61 న కర్రలు రాళ్లు, గొడ్డలు మొదలగు దాటితో కొట్టి చంపారనే నేరం ఋజువుకావందున, అదనపు సెషన్సు జడ్జి శ్రీ శేఖరరాజు నేడు ఆ తొమ్మిదిమంది ముద్దాయిలను వదిలివేస్తూ తీర్పు చెప్పారు

చేతబడిచేస్తూ తమనూ కుటుంబాన్ని చిత్రహింసలు పాలుజేస్తున్నాడు అన్న అనుమానంమీద 24-9 61 న పెద్దహనుమయ్య అనేవ్యక్తి కూడగంట అనే నికారాబాద్ తాలూకాలోని గ్రామంలో మరియెనమందుగురితో కత్తులు, కర్రలూ, గొడ్డళ్లు పుచ్చుకొని పోయి, నిర్దాక్షిణ్యంగా కుళ్ళబొడిచి, కొట్టి చంపేశారని ప్రాసిక్యూషను వాదం

ముద్దాయిల తరఫున శ్రీ మహమ్మద్ జమాలుద్దీన్, ప్రాసిక్యూషను తరఫున శ్రీ హనుమంతరావు వాదించారు

ఉద్యోగుల కొత్త వేతనాలు

సమ్మతి తెలిపేందుకు జనవరిఆఖరుదాకాగడువు

హైదరాబాదు, డిసెం 30 కొత్త వేతనపు స్కేళ్లను అంగీకరించేదీ, లేనిదీ తెలపడానికి 1962 జనవరి ఆఖరుదాకా ఉద్యోగులకు గడువు పెంచుతూ, రాష్ట్ర ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీచేసింది

ఇదివరకటి ఉత్తర్వు ప్రకారం ఈ గడువు జనవరి 15 తో ఆఖరైపోతోంది

వివిధ శాఖల ఉద్యోగులు వెళ్లి చెప్పకున్నందువల్లనే గడువు పొడిగించారు

కళలు సౌందర్యానికి ప్రాణాలు

రవీంద్ర శతజయంతి సభలో రాయప్రోలు ప్రసంగం

హైదరాబాద్, డిసెంబరు 27 కళలు సౌందర్యానికి ప్రాణాలు కవిత్వము చిత్రలేఖనము, గానము నాట్యము బ్రహ్మాండగల చతుర్విధాలు, అని శ్రీ రాయప్రోలు సుబ్బారావు మెన్న పీతాఫల్ మండి నవ్యాంధ్ర కళా కేంద్రము వారు జరిపిన రవీంద్ర శత జయంత్యుత్సవ సభకు అధ్యక్షతవహిస్తూ చెప్పారు శ్రీ సుబ్బారావు తమ ఉపన్యాసములో ఇంకా ఇలా ఉన్నారు విశ్వ ప్రాణి జాతులలో మానవుడు శేషమైన ప్రజ్ఞా ప్రభావము గలవాడు అంటే మేధావి "అమేధావంతులలో సృజన సమర్థుడు కళాకారుడు కళ అంటే కాంపంపదగిన అమృతాంశే అది మన చైతన్యములో వున్నది పాలల్లో పెరుగు, విన్న వున్నట్లుగా అది అన్నీ అవ్యాయముగా అనుభవించ తగినది ఆ అనుభూతులలో ఆనందం వుంది.

శ్రీ యం వి యస్ చలపతిరావు స్వాగతమన చెప్పారు. రవీంద్రుని కథల గురించి శ్రీ పొడూరి పాంబశివరావు వక్తలు గురించి శ్రీ బి. యస్ శర్మ మాట్లాడారు. శ్రీ జి అప్పారావు, శ్రీ డి రంగాచార్యులు, శ్రీ మహాబూబ్ రవీంద్రుని గూర్చిన పద్యాలను, గేయాలను చదివారు.

పరీక్షఫీజులకు గడువుతేదీ పొడిగింపు

హైదరాబాద్, డిసెంబరు 30 — రీజల్టు ప్రకటన, పరీక్షారుల విజ్ఞప్తులను మన్నించి దృష్టిలో కీతీసుకుని పరీక్షలకు తీతాలుకట్టే ఆఖరుతేదీని మార్చి (1 ఏప్రిలు 1962) పొడిగించారు.

(1) మంగళవారం 16 జనవరివరకు 50 శాతం పరీక్షరుసుం అదనంగాచెల్లించటాని

(2) బుధవారం 17 నుంచి జనవరి 31 వరకు పరీక్షరుసుముకు రెండింతలు కడితే అమోదిస్తారు.

పరీక్షార్థి దరఖాస్తు, రుసుము రెండూ ఒకేసారి గడువు లేదీలోపుగానే చేరితే తప్ప ఆ రెంటిలో ఏ ఒకటి గడువు దాటినతర్వాత చేరినా, ఆ పరీక్షార్థిని జాబితాలో సమోదుచేయరు

సంస్కృత ప్రవేశపరీక్ష

హైదరాబాద్, డిసెంబరు 30 — ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో ఈసారి సంస్కృతి ప్రవేశపరీక్ష 1962 ఏప్రిల్ లో జరగతుంది. పరీక్షకు హాజర్కోదలచినవారు తమదరఖాస్తులను అపరాధ రుసుములేకుండా ఫిబ్రవరి 28 లోగానూ రు 1 అపరాధరుసుముతో మార్చి 10 లోగానూ ప్రభుత్వ పరీక్షల కమీషనరుకు పంపాలి వివరాలను త్వరలో వెలువడే గెజెట్ లో చూచుకోవచ్చు

జిల్లాలలో మంత్రుల ఎన్నికల ప్రచారం

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 30 — రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని చురుకుగా కొనసాగించవలసిందిగా ఆయా జిల్లాల ప్రచారాధిపతులయిన ఆంధ్ర మంత్రులకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజాగారు విజ్ఞప్తి చేశారు

ఈ క్రింది జిల్లాలలో ఆయా మంత్రులు కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తారు తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలు పబ్లిక్ పనుల మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు; శ్రీకాకుళం, విశాఖజిల్లాలు: ఆరోగ్యశాఖమంత్రి శ్రీ పి. జి రాజు; కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి; కర్నూలు, కడపజిల్లాలు ప్రణాళికామంత్రి శ్రీ పి రంగారెడ్డి; అనంతపురం, చిత్తూరుజిల్లాలు. విద్యామంత్రి శ్రీ ఎస్ బి పి పట్టాభి రామారావు, ఖమ్మంజిల్లా కుటీరపరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ, హైదరాబాదు, నిజామాబాదుజిల్లాలు ఉపముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి; కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలు: వ్యవసాయమంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలు పురపాలన శాఖామంత్రి శ్రీ ఎమ్ నరసింగరావు

క్విమోయ్‌పై చైనా కాల్పులు

తైపే, డిసెంబరు 28 కోమింటాంగ్ చైనా రక్షణక్రింద ఉన్న క్విమోయ్‌పై నిన్న చైనా కమ్యూనిస్టులు మరొకసారి కాల్పులు జరిపారు మూడురోజుల క్రితం ఒకసారి కాల్పులు జరిపారు 105 రోజుల తరువాత మళ్ళీ ఘర్షణలు ప్రారంభం కావటం ఇదే ప్రథమం ఈ విషయాన్ని వెల్లడిస్తూ కోమింటాంగ్ రక్షణమంత్రి 109 సార్లు కాల్పులు జరిగాయన్నారు. కాని కోమింగ్‌టాంగ్ దళాలు తిరుగు కాల్పులు జరిపారో లేదో వెల్లడించలేదు

మాస్కోకు బ్రెజ్నెవ్ ఆగమనం

మాస్కో, డిసెంబరు 28: భారతదేశంలో రెండువారాల పర్యటన ముగించుకుని, సోవియట్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నెవ్ ఇవాళ ఇక్కడికి వచ్చేశారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది విమానాశ్రయంలో ప్రధాన మంత్రి కృశ్చేవ్ తదితర ప్రముఖులు స్వాగతమిచ్చారు.

సగంసీట్లకు పోటీచేసే కామ్రేడ్‌లు సాధించే దేమియ?

వీరంకిలాకుసభలో ముఖ్యమంత్రి ప్రశ్న: స్వతంత్రపార్టీ ఎన్నికలపార్టీ అని విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) వీరంకిలాకు, డిసెంబరు 28:

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 300 స్థానాలకు కమ్యూనిస్టు పార్టీ 150 స్థానాలకుమాత్రమే పోటీచేస్తోందనీ, దీనినిబట్టి ఆ పార్టీ, ప్రాబల్యం ఏమిటో ప్రజలకు సులభంగా అవగతం అవుతోందనీ, ఈ ఎన్నికలలో ఇప్పుడు శాసనసభలో వున్న 85 స్థానాలను కమ్యూనిస్టులు నిలబెట్టుకొంటే చాలుననీ నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అన్నారు.

కాంగ్రెస్‌లో ముఖాత్వాలున్నవన్న విమర్శను ప్రస్తావించి, కాంగ్రెస్ సంస్థ గంగా నదివంటిదనీ, దానిలో చెడు ఉన్నా పవిత్రతకు మచ్చ కలుగదనీ ఆయన వివరించారు

ఈ సభకు పురపాలక, పశుసంవర్ధకశాఖల మంత్రి శ్రీ మందుముల నరసింగరావు అధ్యక్షత వహించారు వీరంకిలాకు గ్రామం ఉయ్యూరు నియోజకవర్గంలోనిది ఇక్కడ కానున సభకు కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ కాశాని వెంకటరత్నం పోటీ చేస్తున్నారు. శ్రీ కాశాని స్వాగతం చెప్పారు నియోజకవర్గ పౌరజనులు ముఖ్యమంత్రికి పద్య సమాంజలి సమర్పించారు

శ్రీ నరసింగరావు యిలా అన్నారు: మళ్లీ "ఎన్నికల సమయం వచ్చింది. ఈ ఎన్నికలలో మీ వోటు హక్కును సద్వినియోగం చేస్తారనే నా విశ్వాసం గత 12 ఏళ్ళలో మా దేశం ఎంతఅభివృద్ధిపొందిందో నేనుప్రత్యేకం చెప్పవలసిన పనిలేదు ప్రణాళికకు వేలాదికోట్ల రూపాయలను దేశాభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నాయి. గోవాను దాస్య విముక్తి చేసినది కాంగ్రెస్ ప్రభుత్వమే ఇలాటి తరుణంలో కాంగ్రెసుకే వోటు చేయవలసిందిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను దేశంలో కాంగ్రెస్ సాధించిన ఫలితాలను, కృషిని పరిశీలించి వోటు హక్కును వినియోగించండి కాంగ్రెస్ పార్టీతత్వమనవన్న దేశంలో గట్టి ప్రభుత్వం ఏర్పడడానికీ, దేశాభివృద్ధికీ కాంగ్రెస్‌కే వోటు చేయాలి ఈ భారాన్ని మరే పార్టీలూ వహించలేవు. కాంగ్రెస్ సంస్థలోని వారికి ఈ దేశంపైనే భక్తి, విశ్వాసాలు ఉన్నాయి ఇతర దేశాల వారిమంచి కాంగ్రెస్ వారు ఉత్తేజం పొందరు ఇందువల్ల కూడా కాంగ్రెస్‌కే వోటు చేయాలి

ఇక్కడ శ్రీ కాశాని వెంకటరత్నం కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు ఆయనకు మీరు వోటు యివ్వవలసినదిగా కోరుతున్నాను"

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇలా మాట్లాడారు "ఎన్నికల సందర్భంలో ఎంతోమంది వచ్చి ప్రచారం చేసుకోవచ్చు భారత రాజకీయ విశిష్టత—అన్ని పార్టీలకూ ఎన్నికల ప్రచారం చేసుకోవచ్చు కాని రహస్యంగా మరే పార్టీ ప్రచారానికీ, ఎన్నికల్లో పోటీకి అవకాశం లేదు అందరికీ భావ ప్రకటనా, వ్యక్తి స్వాతంత్ర్యాలను మన రాజ్యాంగం యిస్తోంది. ఇతర దేశాలు స్వాతంత్ర్యానికి రక్తపాతంతో మునగవలసి వచ్చింది కాని మనదేశం గాంధిజీ నాయకత్వాన కలి విని ఎరుగని రీతిని అహింసా పద్ధతిన స్వాతంత్ర్యం తెచ్చుకొంది కాంగ్రెస్ ఎన్నికలకోసం పుట్టినదికాదు స్వతంత్ర పార్టీ కేవలం ఎన్నికల కోసమే వచ్చినట్టుంది దేశ స్వాతంత్ర్య సముపార్జనకోసం 70 ఏళ్ళక్రితం ఏర్పడిన సంస్థ కాంగ్రెసు.

స్వరాజ్యం తర్వాత కాంగ్రెసును రద్దు చేయాలని కొంతమంది అంటున్నారు. దాని డొంకలులేని ఊళ్లలోని గ్రామస్థులకు మంచి పరిస్థితిని కలుగజేయడానికీ, స్వరాజ్యం స్థాపించడానికీ స్వరాజ్యం కావాలన్నా అందుమ్మ స్వరాజ్యం రావడంతో కాంగ్రెస్ ఆశయం తీరిపోలేదు దేశంలో మరాజ్యం స్థాపించవలసిన విధి కాంగ్రెసుకు ఉంది

కాంగ్రెస్‌లో ముఖాలున్నాయనీ, కుళ్ళు ఉందనీ, దొంగలున్నారనీ, దుర్మార్గులున్నారనీ విమర్శిస్తున్నారు. రైలు పెట్టెలో దొంగలున్నారు జాగ్రత్త అని బోర్డు ఉంటే ఆ పెట్టెలోనివారు దొంగలనేగా అర్థం? తన పూర్వీకులకు మోక్షం కలగాలన్న ఉద్దేశంతో భగీరథుడు తమ్ముపేవి కృతార్థుడై గంగా నదిని భూలోకానికి తీసుకువచ్చాడు అయితే గంగను భరించేది ఒక్క శివుడేనట గా, అందుకు ఆయన తమమేనే శివుని ఒప్పించాడు. గంగా నదిలో మునిగితే పాపం పోతుందని మనవిశ్వాసం. కాని ఆ గంగానదిలో కుళ్ళు ఎంత ఉంటుందో ఆలోచించండి ఎంతకుళ్ళుఉన్నా గంగానది పవిత్రత ఏమీచెడలేదు తేనెవాడు కాంగ్రెసు గంగా నదిని పోలిన సంస్థ కాంగ్రెస్‌లో పెద్ద పదవు లనుభవించి బయటికిపోయి, కాంగ్రెస్ కుళ్లి పోయిందంటే అర్థం ఏమిటి? కాంగ్రెస్‌లో కుళ్ళుఉంటే దానిని మళ్ళామారుచేసికోవాలే కాని బయటికి పోకూడదని పై తీతిని విమర్శించే వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎలుకలు యింటిలోని సామగ్రిని పాడు చేస్తున్నాయని గుడిపైకే విసుంటేస్తే ఎట్లా? అలాగే కాంగ్రెసులో ఇద్దరు ముగ్గురు చెడ్డవారుంటే ఆ సంస్థను బాగుచేయాలేకాని, దానిని విడిచి పెడతామా? ప్రజా శ్రేయస్సుకోసం పాటుపడే ప్రపంచ వాయకులలో ప్రథముడు శ్రీ నెహ్రూ

కృత ద్వాపరయుగాలలోజరిగిన యుద్ధాలకు నేడు కలియుగంలో జరుగుతున్న యుద్ధాలకు విశేషం ఉంది అప్పుడు వసిష్ఠవాడు బలవంతుడు వీరుడు ఆనాడు సామాన్య ప్రజలకు బాధలేదు కాని నేడు అటంబాంబుల కారణంగా అందరికీ చిరుదీపాలు ఆవుతుంది ఇప్పటికే మెగాటన్నుబాంబులు వగైరాల ప్రేలుళ్ళతో ఆకాశం రేడియో ధార్మిక ధూళితో నిండిపోయింది నిజానికి రహస్య అణుపరీక్షలను తమకు తాము నిలుపుకోవడం, కేవలం కొన్ని పూపిరి సలుపుకోవడానికి పయారుకావడానికే కేకపోతే ఈ మెగాటన్నులు ఎక్కడనుంచి వచ్చాయి, ఎవరూ వీటినిర్మాణం చిరమించలేదని మనందరికీ తెలుసు"

"పరీక్షలు నిలుపనికారిస్తున్న ఫ్రాన్సుకు మానసికంగా చిరయినా చికిత్స చేయించాలి"

"యుద్ధాల ఒకవిధంగా కొన్ని జాతులకు లాభసాటిఅయింది. జపాన్, జర్మనీలు ఈనాడు ఎంతో పరిసంపదలతో అలరారుతున్నాయి కాని అణుయుద్ధమేవస్తే విశ్వనాశం పూర్తిగా జరుగుతుంది."

"అధినాయకులు సమావేశం కానివ్వండి, కాకపోనివ్వండి మానవకోటికి ఈ పరీక్షలు జరకుండా తగు హామీలు, రక్షణలు, కల్పించవలసి కమకకమ్యూనిస్టు దేశాల ప్రజలు సహా అందరూ ఈ పరీక్షలకు, ఈ ఆయుధాల తయారీకి, వ్యతిరేకంగా ఆందోళనచేయాలి." అని వివరించారు

ఇలా సేకరించిన సంతకాలు సమితికి సమర్పిస్తారు

అణ్వస్త్రపరీక్షల నిషేదానికి సంతకాల సేకరణోద్యమం

జీవించడమా, మరణించడమా అన్నదే నేటి ప్రశ్న! జయప్రకాశ్ హెచ్చరిక

పాట్నా, డిసెంబరు 28 అన్నివిధ మురైన అణ్వస్త్ర పరీక్షలపైనా నిషేధం విధింపజేయడానికిగాను బలీయమైన శక్తిని ఒకదానిని సృష్టించవలసిందిగా శాంతికాముక ప్రజలందరికీ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు

పరీక్షల నిషేధానికి 10 లక్షల సంతకాలు సేకరించే ఉద్యమానికి ప్రారంభం చేస్తూ ఈ అణ్వస్త్ర పరీక్షలు మానవ జాతిపట్ల ఘోరమైన నేర

వ్యక్తుల గుణాలకు కాక పార్టీ సిద్ధాంతాలకే ఓట్లు

శ్రీ అల్లూరి విజ్ఞప్తి: కమ్యూనిస్టు స్వతంత్ర పార్టీలపై తీవ్ర విమర్శ

(స్వకీయ విలేఖరి)

ఖమ్మం, డిసెంబరు 24: "వ్యక్తుల మంచి చెడులతో కాక, పార్టీ సిద్ధాంతాలు దృష్టిలో వుంచుకోవాలి వ్యక్తిగత అసహనం, ఆవేశాలతో కార్యకర్తలు బాధపడరాదు సంస్థలో అభిప్రాయభేదాలు వుంటే, తుదినిర్ణయం జరిగాక అవి సమసిపోతాయి అలా కాక, కాంగ్రెసు కార్యకర్తలే కాంగ్రెసు అభ్యర్థులను వ్యతిరేకిస్తే, కమ్యూనిస్టులకు చెప్పినట్లే ప్రజలు వీరికి కూడా బుద్ధిచెప్పాలి" అని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ చెప్పారు

మంత్రి శ్రీ సత్యనారాయణరాజు, గోదావరిజిల్లాలలో పర్యటించి, తెల్లవారుజామున యిక్కడికి విచ్చేసిన సందర్భంగా, రైల్వేస్టేషన్‌కద్ద వారికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కాన్దాదత్తులు శ్రీ కిలం సిద్ధారెడ్డి, శ్రీ హీరాలాల్ మోరియా, పరిషత్తు అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు తదితరప్రముఖులు స్వాగతం యిచ్చారు

అనంతరం, పదిగంటలకు జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కాంగ్రెస్ యెన్నికల సభలో శ్రీ సత్యనారాయణరాజు ప్రసంగించారు సభకు శ్రీ సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు కూడా ప్రసంగించారు.

మంత్రి శ్రీ సత్యనారాయణరాజు, బహిరంగసభకు హాజరైన వేలాది ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, దేశంలో త్వరలో జరుగనున్న యెన్నికలకు రంగం సిద్ధమైందనీ, వాస్తవ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, కాంగ్రెస్ కార్యకర్తలూ, ప్రజలూ, తమబాధ్యతలు జయప్రదంగా నిర్వహించాలనీ కోరారు

రాష్ట్రీయ సంస్థలకు జరిగే యెన్నికలకూ, శాసనసభ, పార్లమెంటు యెన్నికలకూ చాలా తేడా వుందనీ, దేశ భవిష్యత్తును నిర్మించే సిద్ధాంతాల ప్రాతిపదికగా యీ జనరల్ యెన్నికలు జరుగుతాయనీ శ్రీ రాజు అన్నారు రాష్ట్రీయ సంస్థల యెన్నికలలో, చిల్లర మల్లర అభిప్రాయభేదాలు ప్రభావం వుంటుంది కాని, శాసనసభ పార్లమెంటు యెన్నికలలో వీటికి తావు వుండదని అనుభవంమీద చెబుతున్నాను

ఇంకనరకు ఎన్నికలలో అక్కడక్కడా ఓడిపోయినా, ప్రజలిచ్చిన కాంగ్రెస్‌కు అనుకూలంగా వేవుందనీ, కేరళరాష్ట్రంలో అధికారానికి వచ్చిన కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వాన్ని నిలుపుకోలేకపోవటాని కారణం వారి పరిపాలనా విధానాలు, ప్రజాహింస, అసమర్థత, ప్రభుత్వ యంత్రాంగాన్ని పార్టీ నిమిత్తం దుర్వినియోగం చేయటం, ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ కలిగించ లేకపోవటం అనీ అందువల్ల ప్రజలే దానిని రద్దుచేశారన్నారు.

1952 ఎన్నికల నాటినుండీ, నేటివరకూ రాష్ట్రంలో జరిగిన రాజకీయ పరిణామాలూ, కాంగ్రెస్ సంస్థ కార్యక్రమాలనూ గురించి శ్రీ సత్యనారాయణరాజు వివరించారు కాంగ్రెస్ ప్రధానంగా ఆలోచించవలసింది కమ్యూనిస్టు పార్టీని గురించేకాని, స్వతంత్రపార్టీ తదితర చిల్లర పార్టీలతో కాదని అన్నారు స్వతంత్రపార్టీకి పేటెంట్ హక్కులేదనీ అది చచ్చిపుట్టి పడిందనీ సమానమనీ వర్ణించారు "అలోచనా ప్రాముఖ్యతి, ఒక కార్యక్రమం ఒక సిద్ధాంతం అంటూ దీనికి లేదు చరిత్ర లేదు కాంగ్రెస్ క్రమంగా కమ్యూనిస్టులవైపు జారిపోతోందని అపప్రచారం ఘోషపెట్టే అసంతృప్తిపరుల మాట ఇది ఇందులోవున్న వ్యక్తులంతా ఊడిగోట్టినమంచంకాళ్లలాంటివారని అన్నారు

ఇక కమ్యూనిస్టుపార్టీ చరిత్రను వివరిస్తూ జీవితంలో ప్రతిఉద్యమాన్నీ అది చెన్నపోటు పొడిచిన ఘట్టాలను సరిక్షించారు దేశభక్తియతికూ, స్వాతంత్ర్య ప్రజాస్వామ్యానికీ దానిచరిత్ర సంపూర్ణంగా విరుద్ధమైనదనీ విమర్శారీతిమైన దనీ చెప్పారు పైన మన సరిహద్దులను ఆక్రమిస్తే, మనకే త్రిరంగనీతులు చెబుతుంది. భారత కమ్యూనిస్టుపార్టీ దేశభవిష్యత్తును ఇలాంటి వారికి అప్పచెప్పడం ప్రమాదకరం ప్రజలు తమ దేశభవిష్యత్తును అప్పచెప్పదలుచుకున్న వారి పూర్వచరిత్రనూ సంప్రదాయాన్ని పరిశీలించి చూడాలి" అని కోరారు.

వ్యవసాయక్షేత్రం ఉద్యోగుల సమ్మె

హైదరాబాద్, డిసెంబరు 31. రాజేంద్రనగర్ అంబర్‌పేటలోని వ్యవసాయ కమతము ఉద్యోగులసమితి 1962 జనవరి 16 నుండి సమ్మె చేయాలనుకుంటున్నారు.

మజూరీలవిషయంలో జి ఓ ను అమలు జరపాలనీ, కొంతమంది ఉద్యోగులు బదిలీ పుత్తర్వులను రద్దు చేయాలనీ కోరుతూ యూనియన్ అధికారులకు ఒక విజ్ఞప్తిని సమర్పించారు.



ఈ నెల 27 న మీనంబాకం విమానాశ్రయం సమీపంలో కేంద్ర పబ్లిక్‌వర్క్స్‌శాఖ కార్మికుల సంక్షేమసంఘం (సివిల్ ఎవియేషన్ బ్రాంచి) దశమవార్షికోత్సవాలకు కేంద్రమంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేశారు సి పి. డబ్ల్యు డి సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎస్. ఎస్ ఎల్ రావు మంత్రికి (ఎడమవైపు) నిలుచున్నారు

సమితి రష్యాకు సాధనగా మారింది

జనరల్ ఫ్రాంకో ఆరోపణ

మాడ్రిడ్, డిసెంబరు 30. ఐక్యరాజ్యసమితి రష్యావిధానానికి ఉపకరణంగా తయారైందని స్పెయిన్ రాజ్యాధినేత జనరల్ ఫ్రాంకో నేటి రాత్రి ఆరోపించారు

క్రిస్మస్ పండుగ సందర్భంగా రేడియో ప్రసారంద్వారా సందేశమిస్తూ తను పొరుగునవున్న పోర్చుగీసులతో ఐకమత్యాన్ని జనరల్ ఫ్రాంకో వెల్లడించారు

జోర్హాట్‌కు ప్రధానమంత్రి రాక

జోర్హాట్, డిసెంబర్ 31. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ రెండురోజులు అస్సాంలో పర్యటించే నిమిత్తము ఇవాళ మధ్యాహ్నం భారత సైనికదళం విమానములో ఇక్కడికి వచ్చారు

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బి పి చాలిహా స్వాగతమునిచ్చి, విమానాశ్రయానికి చేరిన జనము హర్షధ్వానాల మధ్య ప్రధానమంత్రిని పుష్పమాలాలంకృతుల చేశారు. అక్కడనుండి ప్రధాన మంత్రి ఓపెన్ జీపులో సర్క్యూట్ హౌస్‌కు వెళ్ళారు

ఘనాలో పార్టీ ప్రముఖుల అస్తి పాస్తులకు పరిమితి

అధ్యక్షుడు నుక్రుమా ఆదేశం

అక్రా, డిసెంబర్ 30. ఘనా అధికారపక్షమైన ప్రజా పార్టీలో ఉన్నతిపదవులు వహించినవారు స్వంతి వ్యాపారాలు పెట్టకోరాదని అధ్యక్షుడు నక్రుమా ఆదేశించారు

అట్టి పదవులలో వున్నవారిపేరుగానీ వారి భార్యలపేరుగానీ వుంటే ఆస్తి పాస్తులకు ఒకపరిమితినికూడా అధ్యక్షుడు విధించారు

ఆపరిమితికి మించివున్న ఆస్తి పాస్తులను ప్రభుత్వానికి అప్పగించాలనీ, అది ఇష్టంలేకపోతే పదవులు వదలుకోవాలనీ తెలియజేశారు ఎదవులువహించకముందుపేలపరిమితికిమించిన ఆస్తి పాస్తులు గలవారికి తగినబంధన విధిస్తారు.

అధ్యక్షుని ఆదేశంప్రకారం యీ పార్టీ ఉన్నతపదవులలో ఉన్నవారు మితిం 20 పేలస్టెర్లింగ్ ఖరీదుచేసే రెండు ఇండ్లకంటే ఎక్కువ కలిగి వుండరాదు రెండుకార్లకంటే ఎక్కువ కలిగివుండకూడదు. ఇండ్లుకట్టుకొని వున్న స్థలాలను మినహాయించి పైన 500 పౌండ్లగుల ధరకుమించిన స్థలాలు అక్రమపెట్టుకోరాదు

ఈ పదవులలోనివారి భార్యలు ఒక ఒక కారు, ఒకేఒక ఇల్లు కలిగియుండవచ్చు

ఈరిత్యా ప్రభుత్వాధీనం అయ్యే ఆస్తి పాస్తుల అజ్ఞాయితీకి ఒక ట్రస్టు బోర్డును ఏర్పాటుచేస్తారు వీటిపై వచ్చుమానం అంతా ప్రభుత్వఖజానాకు జమకడతారు

ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళ రచన

కాకినాడ, డిసెంబరు 29: ఆంధ్ర సాహిత్య అకాడెమీ (హైదరాబాదు) వారు ప్రముఖ రచయిత శ్రీ పుండూరి ఈశ్వరదత్తు రచిస్తున్న ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళాన్ని ప్రచురించుటకూ, రూ 1000లు పారితోషికమిచ్చుటకు తీర్మానించారు. శ్రీ ఈశ్వరదత్తు "భారతి" "ఆంధ్రపత్రికల" ద్వారా చిరపరిచితులు. ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రికలో రెండుమూడేళ్ళ క్రిందట సంబంధమైన వ్యాసాలు ప్రచురించారు ఈవ్యాసాలను అకాడెమి తరువాత క్రమంలో ఇప్పుడు శ్రీ దత్తు సంపుటీకరిస్తున్నారు (స్వ వి)

పత్రికలలో విదేశీ అడ్వర్‌టైజ్‌మెంట్లు

ప్రచ్ఛన్నయుద్ధధోరణిలో ఉన్నవని ప్రభుత్వం హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 30 భారత పత్రికలలోని ప్రకటనకాలముల ద్వారా ప్రచ్ఛన్నయుద్ధ ధోరణిని అత్యంత తీవ్రతరంగా ప్రచారం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి యిది ఆవాంఛనీయం అనే విషయాన్ని భారత ప్రభుత్వం ఒకలేఖ ద్వారా భారత పాత్రికేయ సంఘం దృష్టికి తెచ్చిందని తెలుస్తున్నది.

అంతర్జాతీయ తిగా దాల గురించి, విరుద్ధ భావాలుగల పైదేశిక పైఖరులను యిటీవల కొన్ని పత్రికలలో ప్రకటనల ద్వారా ప్రచారం చేయడం జరిగినందున పై లేఖ వ్రాయడం జరిగిందని తెలుస్తోంది

భారత సమాచార ప్రచార శాఖా మంత్రిత్వశాఖ కార్యదర్శులోను భారతి మరియు పాత్రికేయ సంఘం అధ్యక్షులకి వ్రాసిన లేఖలో యిటీవల కొన్ని పత్రికలలోని ప్రకటనల విభాగంలోని భాగాన్ని కొన్ని విదేశ వార్తా సంస్థలు అంతర్జాతీయ తిగాదాను చెందిన దుష్పరిణామాలకు ధారితీయగల విషయాలను ప్రచారం చేయడానికి వాడుకోడాన్ని ఉదాహరణలతో పేర్కొన్నారని తెలుస్తోంది,

పత్రికలు ఎలాంటి విషయాన్ని అయినా విరుద్ధభావాలు పైఖరులు ఏవైనా తాము ప్రకటించగల ప్రాథమిక స్వాతంత్ర్యాన్ని కలిగి వున్నామని వాదించడాన్ని కూడా భారతి మంత్రిత్వశాఖా కార్యదర్శి ఆలేఖలో పేర్కొన్నారట.

అందుచేతనే, వ్యతిరేక ధోరణులు భావాలు యిటువంటి ప్రకటనల రూపేణా పత్రికలలో రచ్చకెక్కి అంతర్జాతీయ దుష్పరిణామాలకు దారితీసేవిగా వుండటం, అదొక రకమైన ప్రచ్ఛన్న యుద్ధంగా రూపొందటం చాలా ఆవాంఛనీయమైనదని శోచనీయమనీ భారత ప్రభుత్వం సంఘ అధ్యక్షులకి వ్రాసినలేఖలో పేర్కొన్నది

సమాచారశాఖ కార్యదర్శి శ్రీవాజ్ సింగ్, తన లేఖలో "ప్రస్తుతంప్రభుత్వం పత్రికలకు ప్రకటనలు యేయడానికి గల హక్కులదృష్ట్యా యీ విపత్తీతధోరణినీ, ప్రకటనలనూ అంత పట్టించుకోకపోయినా దీనిని అందరూ అదే విధముగా అంగీకరిస్తారని భావించరాదనీ అందుకనే పత్రికలు కొన్ని సిద్ధాంతాలకు కట్టుబడివుండాలని వాంఛిస్తున్నామని తన లేఖలో పేర్కొన్నారు

అదే లేఖలో మరొక ముఖ్యమైన విషయంగా శ్రీ వాజ్ సింగ్ "ఇటువంటి పత్రికలు యిలాంటి అవాంఛనీయమైన ప్రకటనలను కలిపం అని ప్రకటనలు అని తెలిసేవిధంగానైనా వేయకపోవడము శోచనీయమని" తెలియజేశారు.

సి. జి. టి.

తమ అభిమానులకు, శ్రేయోభిలాషులకు నిత్య సంతోష సౌభాగ్యములను అకాంక్షించుచున్నారు.

★

కమర్షియల్ గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్స్

హెడ్ ఆఫీసు: పి బి నెం 89, కొత్తపేట, గుంటూరు. ఫోన్ నెంబరు 560

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 304, తంబు చెట్టి వీధి, మద్రాసు-1 ఫోన్ నెంబరు 24485

నూతన సంవత్సర శుభసమయమున ఆంధ్ర రైతాంగమునకు, శ్రేయోభిలాషులకు మాహృదయపూర్వక శుభాకాంక్షలు

జెటార్ 3011, 30 H. P.

ట్రాక్టరును సరికొత్తగా పరిచయం చేయుటకు సంతసించుచున్నాము

మావద్ద రెడీస్టాకు దొరకును.



వ్యవసాయదారులకు గుక్కి గుమ్మటలలోను, దిమ్మె చేయుటలోను, కుప్పలు నూర్చుటలోను, బరువు లాగుటలోను, నీరు తోడుటలోను, మొదలగు అన్ని పనులకు జయప్రదముగా పనిచేయుచున్నవి

జెటార్ 25 A, 26H P. ట్రాక్టర్లుకూడ రెడీస్టాకునుండిదొరకును

26 HP. హైడ్రాలిక్ లిఫ్ట్‌తోసహా ధర రు 8,500/-

(రెవిలరి వార్తల సమ్మతి అవసరం)

మా అన్ని ఆఫీసులలో రెడీ స్టాక్తులో అలింమము. సర్వీసు మా ప్రత్యేకత: స్పేరుపార్టులు ఎల్లప్పుడు దొరకును.

పద్మజా కమర్షియల్ కార్పొరేషన్

ఫోన్ నెం 498 — గ్రామ్సు TRACTORS

రాజగోపాలాచారి వీధి విజయవాడ - 2.

బ్రాంచీలు — కొత్తపేట-గుంటూరు; కర్నూల్ బజారు-కర్నూలు; బ్రిడ్జిరోడ్, గాంధీనగరం - నెల్లూరు. NVKRS'

పండుగ రోజులు

జనవరి	1	సోమ	ఆంగ్ల సంవత్సరాది
	13	శని	భోగిపండుగ
	14	ఆది	సంక్రాంతి
	26	శుక్ర	రిపబ్లిక్ దినం
ఫిబ్రవరి	11	ఆది	రథసప్తమి
మార్చి	4	ఆది	మహాశివరాత్రి
ఏప్రిల్	5	గురు	తెలుగు సంవత్సరాది
	13	శుక్ర	శ్రీరామనవమి
	14	శని	తమిళ సంవత్సరాది
ఆగస్టు	15	బుధ	స్వాతంత్ర్య దినం

ఆంధ్రపత్రిక

పండుగ రోజులు

ఆగస్టు	16	గురు	శ్రావణపౌర్ణమి
	22	బుధ	గోకులాష్టమి
సెప్టెంబరు	3	సోమ	వినాయకచవితి
	28	శుక్ర	మహాలయఅమావాస్య
అక్టోబరు	2	మం	గాంధీ జయంతి
అక్టోబరు	7	ఆది	ఆయుధపూజ
	8	సోమ	విజయదశమి
నవంబరు	1	గురు	ఆంధ్రప్రదేశ్ అవతరణ
	26	సోమ	నరకచతుర్దశి
	27	మం	దీపావళి

జనవరి 1962

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31	★	★	★

ఫిబ్రవరి 1962

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	★	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	★	★	★

మార్చి 1962

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	★	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

ఏప్రిల్ 1962

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	★	★	★	★	★

మే 1962

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	★	1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31	★	★

జూన్ 1962

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	★	★	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

జూలై 1962

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31	★	★	★	★

ఆగస్టు 1962

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	★

సెప్టెంబర్ 1962

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
30	★	★	★	★	★	1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

అక్టోబర్ 1962

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31	★	★	★

నవంబర్ 1962

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	★	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	★

డిసెంబర్ 1962

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
30	31	★	★	★	★	1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radhakrishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras 1 Editor S. Sambhu Prasad Phone Madras 22244 & 21747 Hyderabad 5703